ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

★ ఉదయం Regd A-309.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-50
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాజూయిల్ 99 అం॥ వరకు	
కంట్రాక్టు కాలం అం॥18	4-00
100 అం॥ 12 నెలలు	8-00
కాంపెనీలు పెండరుకొరు నోటీసులు	6-00
కంపెని అధ్యక్షోపన్యాసాలు	4-00

సంపుటి: 3 సంచిక 201 * సికిందరాబాద్ 25-4-1963 గురువారం * 6 పేజీలు 7 నయాపైసలు

లోయ పూర్తిగా తమకే కావాలన్న పాక్ వాదం కారణంగా

కాశ్మీర్ చర్చలలో తీవ్ర ప్రతిష్టంభన

సంప్రదింపుల భవితవ్యంపై నేడే నిర్ణయం

సమావేశం విఫలం కాకుండా చూడాలని భుట్టోకు అమెరికా, బ్రిటిష్ రాయబారుల సలహా

కరాచీ ఏప్రిల్ 24 (పి. టి. ఐ)

భారత పాకిస్తాన్ చర్చల ఐదవ ఘట్టపు మూడవరోజు సమావేశాల అనంతరం నేడు కాశ్మీర్ సమస్య పరిష్కారావకాశాలు మృగ్యంగా వున్నట్టు తోస్తున్నది

కాశ్మీర్ రాష్ట్రం ఇంచుమించు పూర్తిగా తమకే చెందాలని పాకిస్తాన్ కొత్తవాదం ప్రారంభించినందున చర్చలు తీవ్ర ప్రతిష్టంభనను ఎదుర్కొంటున్నాయని తెలుస్తున్నది.

ఈ సమస్యకు రాజీ పరిష్కారాన్ని కనుగొనడానికి జరుపుతున్న కృషిని కొనసాగించే నిమిత్తం మళ్లీ మరో వరుస సమావేశాలు జరపాలనే విషయంపై రేపు నిర్ణయం గైకొంటారు.

ఉభయ దేశాల ప్రతినిధి వర్గాధ్యక్షులు శ్రీ భుట్టో, సర్దార్ స్వరణ్‌సింగ్ తమ సంభాషణలను తిరిగి ప్రారంభించారు.

ఉదయం వారు కేవలం విరామాలతో సమావేశమైనారు. ఈ రెండు సమావేశాలలోని పురోగతులకు భారీ సీనియర్ సలహాదారులు సహకరించారు.

ముగ్గురు నిర్దిష్ట తిరిగి రేపు ఉదయం, 10-30 వి. లకు సమావేశం కావాల్సి ఉంది అనవసరపు సమావేశం జరుగుతుందా అన్ని విషయాన్ని రేపటి సమావేశంలో నిర్ణయిస్తారు

పాకిస్తాన్ వాదం

నేటి సమావేశంలో కాశ్మీర్ లోయ యెక్కువగా జమ్మూ రాష్ట్రాన్ని కాశ్మీరు ఉన్న చీనాబ్ నదీ పరివాహక ప్రాంతం అంతా తమకు చెందాలని పాకిస్తాన్ యిది వరకటి మాదిరిగానే పొత్తిడి తేసినట్లు, తెలుస్తున్నది.

పాకిస్తాన్ వాదం యే మాత్రం సహేతుకంగా లేదని, ఇండియా తోసి వేసింది

ముస్లింలు అధికంగా ఉన్నారన్న కారణంపై కాశ్మీర్‌లో ఇంకా తమకు చెందాలని ఢిల్లీ చర్చలలో పాకిస్తాన్ యిది వరకటి వాదాన్ని తిరిగి పునరుద్ఘాటించింది.

పాకిస్తాన్ ప్రయోజనాల సింధునదీ ఉపనదుల కింద రక్షణలు కల్పించడం జరిగిందనే కారణాలపై చీనాబ్ నది పరివాహ ప్రాంతం విషయంలో పాకిస్తాన్ చేసిన వాదనలను కూడా

(మిగతా రేవ పేజీలో)

అంతిమ గడువు?

కరాచీ, ఏప్రిల్ 24 (పి.టి ఐ)

మంత్రివర్గస్థాయి సంప్రదింపుల ద్వారా కానీ శిఖరాగ్ర చర్చల ద్వారా కానీ కాశ్మీర్ సమస్యను వచ్చే వైశాఖరులోగా పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ అంతిమ గడువు విధించినట్టు ఎ పి పి. వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

చర్చల్లో డంకన్ శాండిస్ జోక్యంలేదట

లండన్, ఏప్రిల్ 24. (రాయిటర్)

ప్రస్తుతం కాశ్మీరు సమస్యపై జరుగుతున్న చర్చలలో భారత పాకిస్తానులకు సహాయపడేందుకు విదేశీయులెవరూ, బ్రిటిష్ కామన్ వెల్త్ సంబంధాల కార్యదర్శి శ్రీ డంకన్ శాండిస్ వ్యక్తిగతంగా ఢిల్లీనుంచి వచ్చిన వారు కేవలం ఊహాగానాలుగా. కామన్ వెల్త్ సంబంధాల కార్యాలయం అధికారి ఒకరు తెల్పివేశారు.

ఉభయ పక్షాలవారు తమ వివాదాలను తామే పరిష్కరించుకోవాలన్న బ్రిటన్ జోక్యం పునరుద్ఘాటిస్తూ, ఇరుపక్షాల వారు అభ్యర్థిస్తేనే తప్ప బ్రిటన్ ఈ విషయంలో జోక్యం కలగజేసుకోదు అని ఆ అధికారి చెప్పారు.

ఈ నెల ముప్పైనుండి మే ఒకటవ తేదీ వరకు కరాచీలో జరుగనున్న "సెంటో" సమావేశాల అనంతరం శ్రీ శాండిస్ భారత మంత్రులతో సంబంధాల పునరుద్ధరణకై న్యూఢిల్లీ బయలుదేరవచ్చు అంటూ దీని కోసం ఏమీ ఏర్పాట్లు జరగలేదు అని కూడా ఆయన అన్నారు.

పోలీస్ కంట్రోల్ రూమ్‌కు పరీక్ష

హైదరాబాద్ ఏప్రిల్ 24 (ఏ యస్. ఎస్)

హత్యజరిగినదని చెప్పి పోలీస్ కంట్రోల్ రూమ్ సహాయాన్ని కోరడం ద్వారా శాంతిభద్రతలశాఖ పోలీస్ డిప్యూటీకమిషనర్ శ్రీ టి. పున్నయ్య నేడు పోలీస్ వర్గాలలో పంచలనం కలిగించారు.

అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్, నగర పోలీసులు ప్రజలను ఎంతత్వరగా సహాయం అందచేస్తారో తెలుసుకోడానికి ఆయన ఈ పద్ధతి అవలంబించారు.

డిప్యూటీ కమిషనర్ కమ్యూనికేషన్స్ విభాగం పోలీసు సూపరింటెండెంట్ కలసి హిమాయత్ నగరలో ఒక ఇంటివద్ద ఆగారు ఒకస్త్రీ సహాయాన్ని కోరి ఆమెచేత పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఎవరో వ్యక్తి పిచ్చెత్తి కనపడ్డ వారినల్లా చాపగొడుతున్నాడని పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయించారు

పోలీసు కంట్రోల్ రూమ్ అధికారులు సిబ్బంది ఆ స్థలానికి వెళ్ళే సరికి కనుగొన్నతదికారులు అదిత్వరగా ఒక్కడ హోటలు మొదట్లో కంట్రోల్ అధికారులు తమ పై అధికారులు తమకంటె ముందుగా వచ్చినారు సలాం కొట్టారని భావించారు కాని కంట్రోల్ రూమ్‌వారు తగిన సిబ్బందిలోకూడా రావడం దగర పోలీసు శాఖవారు ఆశించిన కార్యక్రమాన్ని చాలా ఆలస్యంగా రావడంతో జరిగినందున. పోలీస్ అధికారులు స్థానిక పరిస్థితి వివరించారు కంట్రోల్ నిర్వహణలో నేడు కానవచ్చిన లోపాలను సరి దిద్దడానికి చర్యలు గైకొంటున్నారు.

జకార్తా జర్నలిస్టుల మహాసభలో సరిహద్దు వివాదం పస్తావన

జకార్తా ఏప్రిల్ 24 (ఏ యఫ్ పి)

ఆసియా-ఆఫ్రికా ఖండాల జాతుల సమైక్యత దోహదం చేయగల ప్రధాన శక్తి వలన తత్ఫలితానికి సామ్రాజ్యవాదానికి మాతన వలస విధానానికి వ్యతిరేకంగా సాగే పోరాటమేనని చేకిక్కడ ప్రారంభమైన ఆసియా-ఆఫ్రికా జర్నలిస్టులమహాసభ అభిప్రాయపడింది

ఈ మహాసభకు మొత్తం 65 దేశాలకు ఆహ్వానాలు పంపగా 34 దేశాలు మాత్రమే హాజరయినాయి

కొలంబో ప్రతిపాదనను యదాతథంగా ఆమోదించాలని ఈ మహాసభ కోరింది.

ఇండియా, చైనా, ఉపాధ్యక్షులు మలయా ఫిలిప్పీన్సు ఉత్తర వియత్నాం కాంబోడియా ఉత్తర కొరియా, పాకిస్తాను, సిలోన్, బర్మా, ఐక్య అరబ్ రిపబ్లిక్, లెబనాన్, మాలీ జనతాలాండ్, దక్షిణాఫ్రికా (ప్రవాస ప్రభుత్వం) మలగాసి గిని టాంగనీకా, వైటీరియా దేశాలనుండి ప్రతినిధులు వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రద్ధ వహించాలని తెన్నేటి అభ్యర్థన

హైదరాబాద్ ఏప్రిల్ 24 (ఏ యస్ యస్)

రాష్ట్ర అసెంబ్లీలో నేషనల్ డెమోక్రాట్ పార్టీ నాయకుడు నదీజలాల అంశం పట్ల సమస్య అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక ప్రతిపాదన ప్రకటన జారీచేస్తూ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ముఖ్య మంత్రి తక్షణం పూనుకోవలసిన పరిస్థితి నెర్పడిందని హెచ్చరించారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మొహమ్మద్ ఇబ్రాహీం నదీ జలాల కేటాయింపుపై పునః పరిశీలన జరపగలనని మహారాష్ట్ర ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చినట్టు తెలుపుతున్న వార్తపై వ్యాఖ్యానిస్తూ శ్రీ విశ్వనాథం పైవిధంగా అన్నారు.

మన రాష్ట్రం నదిమండి 98శాతం యూనిట్ల నీటికోసం పట్టుబట్టి గోదావరి కృష్ణా నదులను కలుపవలసిన్ని

(మిగతా రేవ పేజీలో)

ఖామీ ఇంగ్లీ కా అదబీ మహాజ్ (ఉర్దూ రచయితల జాతీయ రక్షణ సమితి కి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ఏప్రిల్ 22వ తేదీన న్యూఢిల్లీలో ప్రారంభోత్సవం జరిపి నప్పటి దృశ్యం

ఇబ్రాహీం 'హామీ' వల్ల రాష్ట్ర వర్గాలలో సంచలనం

ఢిల్లీకి ప్రతినిధివర్గం పంపడానికి ప్రభుత్వ సన్నాహాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 24

కృష్ణాగోదావరి నదీజలాలపంపకం సమస్యను గురించి పునరాలోచించగలమని మహారాష్ట్ర ప్రతినిధి వర్గానికి కేంద్ర మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం హామీ యిచ్చిన విషయంపై ఇక్కడి రాజకీయ వర్గాలు ఆశ్చర్యాన్ని ప్రకటించాయి.

ఈ విషయాన్ని గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్ నిజలింగప్ప ఢిల్లీ పర్యటనకు ముందు అధికారపూర్వకంగా ఎట్టి సమాచారం రానిదే దీనిపై తాము ఎట్టి వ్యాఖ్యానం చేయజాలమని అన్నారు

పెద్దలు చెయ్యటానికుకూడా దీనికి సంబంధించి కేంద్రం వద్ద నుండి ఎటి సమాచారం రాలేదని తెలుస్తున్నది అయితే ఈ విషయాన్ని గురించిన వాస్తవిక పరిస్థితులను తెలుసుకొనేందుకై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంప్రదిస్తుట్టు తెలుస్తున్నది.

కృష్ణాగోదావరి నదీజలాల కేటాయింపు విషయమై పునః పరిశీలన జరపగలమని కేంద్ర ఇరిగేషన్ మంత్రి మహారాష్ట్ర ప్రతినిధి వర్గానికి ఇచ్చిన హామీని గూర్చి స్పష్టీకరణ కోరడానికి ఆంధ్ర మంత్రులతో కూడుకొన్న ప్రతినిధి వర్గం శ్రీ హాఫీజ్ మొహమ్మద్ ఇబ్రాహీంను కలుసుకోనున్నది

ప్రతినిధి వర్గాన్ని కలుసుకోవడానికి సమయం నిర్ణయించవలసిందిగా రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్ నుబ్బారెడ్డి టెలిగ్రాం ద్వారా కేంద్ర ఇరిగేషన్ మంత్రిని కోరారు.

ఫతేసింగ్ అజ్ఞాతవాసం

అమృత్‌సర్, ఏప్రిల్ 24

తమకుకామె నిర్వర్తించుకున్న ప్రశాంత జీవనంనుండి నేడు హఠాత్తుగా బయటికి వచ్చి అకాలీ దళం అధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ ఎక్కడికో వెళ్ళారు అయన ఎక్కడ ఉన్నదీ ఎవరికీ తెలియడంలేదు

ఇటీవల జరిగిన అకాలీదళ కార్యవర్గ సమావేశంలో సంత్ ఫతేసింగ్ ఇటువంటి చర్యకు తాము ఒడిగట్టే అవకాశం ఉన్నదని సూచనగా తెలిపారని అకాలీదళ కార్యదర్శి శ్రీ బ్రర్జున్‌సింగ్ బుద్ధిగా తెలిపారులే అన్నారు.

సంత్ ఫతేసింగ్ ఉదయం జీపులో ఎక్కి అమృత్‌సర్ నుండి వెళ్ళిపోయారని అమృత్‌సర్ జలంధర్ రోడులో బియాస్ నదీ సమీపంలో జీపులోనుండి వారినిజీపు డ్రైవర్ చెప్పాడు డ్రైవర్‌ను తిరిగి వెళ్ళమని కూడా సంత్ ఫతేసింగ్ అన్నారట. తన విషయం ఎవరికీ చెప్పవద్దనికూడా అయన డ్రైవర్‌ను ఆదేశించారట.

యుద్ధఖైదీలలో మరొక జట్టును హాంగ్‌కాంగ్ గుండా పంపేసూచన

హాంగ్ కాంగ్, ఏప్రిల్ 24 (రాయిటర్)

భారతయుద్ధఖైదీలలో కొంతమందిని హాంగ్ కాంగ్ గుండా చైనా ఇండియాకు పంపవచ్చని ప్రభుత్వ ప్రతినిధి ఒక్కరుటరేత్రి ఇక్కడ తెలిపారు.

ఈవిషయంపై హాంగ్ కాంగ్ అధికారులకు పరోక్షంగా వారలుఅందాయనే ఖచ్చితమైన సమాచారమేమీ అందలేదని ఆయన అన్నారు.

అంతర్జాతీయ విమానాశ్రయమైన క్రైటాన్ నుండి భారత యుద్ధఖైదీలను ఇండియాకుపంపేవిషయమేమీ తెలియదని ఆయన అన్నారు

భారత యుద్ధఖైదీలను పంపే విషయంపై లోపూ పరిపాలన స్థానపరిధిలో గల పలవ. అధికారులకు చైనాలోని ఇంతవరకూ ఏమీసమాచారం అందలేదు

మదరాసులో భాషా బిల్లువ్యతిరేక ప్రదర్శన

57మంది అరెస్టు

మదరాసు ఏప్రిల్ 24 (పిటిఐ)

ఇక్కడ కేంద్ర హోం మంత్రిత్వశాఖకు సంబంధించిన హిందీ బోర్డు వారి కార్యాలయం దగ్గర జనరల్ టెలిఫోన్ హౌస్ ముందు ఫ్లకార్డులు జరిపినందుకు తమిళ నేషనల్ పార్టీకి చెందిన 57 మంది వాలంటీర్లను పోలీసులు క్రిమినల్ లా సవరణ చట్టం 7వ నిబంధనక్రింద అరెస్టు చేశారు.

లోక్‌సభ చర్చిస్తున్న అధికారభాషా బిల్లుకు వ్యతిరేకంగా ఈ పికెటింగ్ ఏర్పాటు చేయబడింది

తమిళ నేషనల్ పార్టీ ద్రవిడమున్నేట్రకజగ నుండి వీలిపోయిన ఒక వర్గం ఆ పార్టీ నాయకుడు శ్రీ యు విశె సంపత్ లోక్‌సభ సభ్యుడుగా ఉన్నారు

వాలంటర్లు పికెటింగ్ చేస్తు హిందీ వ్యతిరేక నినాదాలు చేశారు

ప్రదర్శనజరుగుతూండగా పేవ్‌మెంటు పైన వంద మంది దాకా పాసుభూతి పరులును నిలుచూశారు

పికెటింగులోపాల్గొన్న వాలంటీర్లను పోలీసులు వ్యాన్లలో తీసుకు వెళ్ళారు

హిందీయేతరుల అభిమతానికి భిన్నంగా వర్తించబోము

ఇదివరకు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉంటామని లోక్‌సభ చర్చలో ప్రధాని పునరుద్ఘాటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (పి టి. ఐ)

హిందీయేతర ప్రాంతాల ప్రజల అంగీకారంలేనిదే కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా ఇంగ్లీషు ఉపయోగంలో పెద్ద మార్పులేవీ చేయమని ఇదివరకు ఇచ్చిన హామీకి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉన్నదని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో ఖండితంగా పునరుద్ఘాటించారు.

అధికార భాషల బిల్లుపై జరిగిన చర్చలో ప్రధాని జోక్యంచేసుకుంటూ ఇంగ్లీషు కొనసాగింపు కాలపరిమితిని 1965 తరువాత దాదాపునిరవధికంగా పొడిగించడానికే ఈ బిల్లు ఉద్దేశించబడినదని అన్నారు.

ఇంగ్లీషును కొనసాగించే విషయంపై ఈబిల్లులో ఉపయోగించిన "వచ్చు" అనే మాటకు "లేకపోవచ్చు" అని అర్థంకాదని ఈ పదప్రయోగంపై ఉద్రేకం చెందడం న్యాయంకాదని అయన అన్నారు.

హిందీతో పాటు భారతీయ భాషను అభివృద్ధి చెందడం వివిధ ప్రాంతాలలోని ప్రభుత్వ కార్యకలాపాలలో వీటిని అధికంగా వాడడం విస్తరించేహాంగ జరగవలసినదేనని అయితే "అంతర్ రాష్ట్ర భాష"కూడా వుండాలని ఆయన అన్నారు ఈ భాషా విషయం గురించినదే ప్రస్తుతబిల్లు ఈ "అంతర్ రాష్ట్ర భాష"తప్పక హిందీనే అయిఉండాలని రాజ్యాంగంలో సూచించడం జరిగినదని ఆయన అన్నారు.

"అంతరాష్ట్రభాషగా ఇంగ్లీషు ఎక్కువకాలం కొనసాగుతుందని అనుకోనివిషయంలో అంతర్ రాష్ట్ర భాషగా హిందీనే తప్పక ఆస్పుడు చేయాలి. ఇది సుస్పష్టంఅయితే బెంగాలీ లేక తమిళం లేక మరాఠీభాషలకంటె హిందీకి ఆధిక్యత వదేఉన్నదనికాదు హిందీని అంతర్ రాష్ట్ర భాషగా చేయడంసులభం అందువల్లనే ఈవిధంగా చేయడంజరిగింది" అని ప్రధాని వివరించారు.

ఆంధోనీ విమర్శ ఖండన

శ్రీ ఆంధోనీ ప్రధాని పైభాషా విషయంలో ఒకతీరు చేయటంజరిగిందని ప్రభుత్వప్రధానిగతో ఇచ్చిన హామీనుంచి ప్రభుత్వం వెనక్కు తగ్గిందని చేసిన విమర్శలు ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ "నేనిచ్చిన హామీ నుంచి వెనక్కు తగలం ఏమిటో నేనుపూర్తిగా అర్థం చేసుకోలేకపోతున్నాను. శ్రీ ఆంధోనీ, నామీద అనేకవ తీడులు వచ్చినట్టు మాట్లాడారు. ఇవి ఎవరు చేశారో నాకు తెలియటంలేదు నేను లోగడ ఇచ్చిన హామీ కేవలం నేను ఇచ్చినదే కాదు, అది మన ప్రభుత్వం ఇచ్చిన హామీ కూడా సభలో అధికుల ఆమోదంతో ఆ హామీ ఇవ్వటం జరిగింది మేము పూర్తిగా దానికే నిలబడి ఉంటాము ఆస్పుడు చెప్పిన దానిలో ఒకవీసం కూడా వ్యత్యాసం ఉండదు అప్పుడు నేనుచెప్పినా చెప్పకపోయినా దేశంలో పరిస్థితులన్నీ కూడా దానికి మనుగుణంగానే ఉన్నాయి.

ఇంకా ప్రధాని తెలిపారంగా అన్నారు: గతంలో ఈ విషయంలో జరిగినదానికి ఈ బిల్లు పొడిగింపు దీని ప్రధాన ధ్యేయం. 1965కి అనంతరం ఆంగ్లభాష వాడకంపై రాజ్యాంగం విధిస్తున్న నిబంధనను తొలగించుటమే ఇంగ్లీషుకు హిందీకి మధ్య పోటీ గురించి మేము ఆలోచించటం లేదు. అదృష్టితో చూడటం కూడా అపచారం. సభవారికి యిచ్చిన హామీనే ఈబిల్లుకూడా పరిపాదిస్తున్నది. శ్రీ నెహ్రూ యింకా తమ ప్రసంగాన్ని ఇలా కొనసాగించారు.

కిర్తం జరిగిన సమావేశంలోనే ఈ బిల్లుకు సంబంధించిన చర్చ తీసుకురావాలని ప్రభుత్వం భావించింది. అయితే అత్యవసర పరిస్థితి దృష్ట్యా పెక్కు యితర ముఖ్య సమస్యలున్న కారణాన అందుకు అవ్పట్లో అవకాశం లేకపోయింది.

ప్రధాని ప్రసంగానంతరం చర్చ నేడు అసంపూర్తిగా మిగిలిపోయింది. ద్రవిడ మున్నేట్రకజగ నాయకుడు శ్రీ కె మనోహరన్, కాంగ్రెస్ నాయకుడు డాక్టరు పాలేకృష్ణ మెహతాబ్ సోషలిస్టు నాయకుడు శ్రీరామ్ సేవక్ యాదవ్ శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి (ఇండి) వక్తృతులు చేశారు ప్రసంగించారు.

మనోహరన్ ప్రసంగం

ఇప్పటివరకే ఇండ్లీషును నిరవధిక

(మిగతా 6వ పేజీలో)

జోర్డాన్ నదీతీరంలో ఇజ్రాయిల్ దళాల సమీకరణ

సర్వసన్నద్ధంగా ఉండాలని అరబ్ సేనలకు ఆదేశాలు

కైరో, ఏప్రిల్ 24 (పి. టి. ఐ)

జోర్డాన్ నది పశ్చిమ తీరం పొడవునా పెద్దఎత్తున ఇజ్రాయెల్ సైనిక సమీకరణ జరుగుతున్నట్లు వచ్చిన వార్తలను పురస్కరించుకొని ఐక్య అరబ్ రిపబ్లిక్, ఇరాక్, సిరియాల సాయుధ బలాలకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేసారు.

సాయుధ దళాలలోని సైనికుల సెలవులన్నీ రద్దు చేసారు.

అరబ్ సమాఖ్య ఒప్పందంలో ఇటీవలి సంతకాలుచేసిన కైరో బాగ్దాదు డమాస్కస్‌లు, జోర్డానులోని పరిస్థితులను నిరంతరం జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి.

జోర్డాన్ పశ్చిమ తీరంలో ఇజ్రాయెల్ ఏమేరా సైనిక చర్యలను ప్రారంభించే సమయంలో, వెంటనే చర్యలను గైకొనేందుకై, అరబ్ సమాఖ్యలోని యితర సభ్యరాజ్యాలతో కూడా నిరంతర సంబంధాలను పెట్టుకున్నారు

బాజర్ అనుకూలత ప్రభుత్వం జోర్డాన్‌పై ఆధిపత్యాన్ని వహించే సమయంలో పశ్చిమ తీరాన్ని ఆక్రమించగలనని యిదివరకే ఇజ్రాయెల్ ప్రభుత్వం బెదిరించింది.

నేడు జరిగిన ఇజ్రాయెల్ మంత్రిమండలి అత్యవసర సమావేశంలో జోర్డాన్‌లో పరిస్థితి మించి వచ్చినపుడు ఎట్టి చర్యలను గైకొనాలి అన్న విషయాన్ని గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

జోర్డాన్ సైనికులకు, అరబ్ సమాఖ్య అనుకూల వర్గాల మధ్యనున్న నుండి తీవ్రంగా సంఘర్షణలు జరుగుతున్నందున జోర్డాన్ నది పశ్చిమ తీరాల మధ్య సంబంధాలు దాదాపుగా తెగిపోయినవి.

పశ్చిమతీరంలో నివసిస్తున్న దాదాపు 10 లక్షల మంది పాలెస్తీనా శరణార్థులు, యితర అరబ్ రాజ్యాలనుండి జోర్డాన్‌ను ఏకాకిగా చేయడానికై రాజు హుస్సేన్ అనుసరిస్తున్న విధా

(మిగతా 6వ పేజీలో)

సిబ్బంది తగ్గింపుపై త్వరలో నిర్ణయం

అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చకుసమాధానమిస్తూ రాజ్యసభలో శ్రీ భగత్ ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (పి టి ఐ)

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో వివిధశాఖల ఖర్చులకుగాను ప్రభుత్వవిధులనుండి రు. 9 450.37 కోట్లు వినియోగించుకోవడానికి అధికారం సంక్రమింపచేసే అప్రోప్రియేషన్ బిల్లుపై రాజ్యసభ నేడు పరిశీలన పూర్తి చేసింది.

ఈబిల్లును లోక్‌సభ ఈ వారం ఆమోదించింది;

ఈ బిల్లుపై రెండురోజులపాటుజరిగిన చర్చకు సమాధానమిస్తూ సంవత్సరానికి రు. 80 లక్షలు పొదుపుచేయడానికి వీలుగా కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖలలో సిబ్బందిని తగ్గించవలసినదని వ్యాయకర్తలసంఘం సిఫార్సుచేసినట్టు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బలిరామ్ భగత్ అన్నారు ప్రభుత్వం నియమించిన వ్యాయకర్తల సంఘం తన నివేదిక సమర్పించినదని ఆయన తెలియజేశారు.

ఒక కార్యదర్శిని, ఒక అదనపు కార్యదర్శిని, తొమ్మిదిమంది సంయుక్త కార్యదర్శులను, 8వమంది ఉప కార్యదర్శులనూ, 7గురుమంది అండర్ సెక్రటరీలను, 150 మంది అసిస్టెంట్ ఆఫీసర్లను 1688 మంది ఇతర సిబ్బందినిగూర్చి తగ్గించవలసినదని ఈసంఘం సిఫార్సుచేసింది ఆర్థిక శాఖలలోనే ఎక్కువమందిని తగ్గించాలని సూచించినట్టు మంత్రి తెలిపారు.

వ్యయకర్తల సంఘం చేసిన ఈ సిఫార్సులపై ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ త్వరలోనే నిర్ణయం గైకొనడం జరుగుతుందనీ శ్రీ భగత్ అన్నారు ఈ సిఫార్సులు బుట్టదాఖలు చేయమని, సాధ్యమైనంతవరకూ అమలుపరుస్తామనీ ఆయన అన్నారు

అవసరమైతే ప్రభుత్వం నిర్ణయంతోపాటు సంఘ నివేదికను కూడా సభకు సమర్పిస్తామని "దీనిలో రహస్యమేమీ లేదని ఆయన అన్నారు

ప్రతిపక్ష విమర్శ ఖండన

పన్నుల వసూళ్ళ సమాచార విషయంపై ప్రతిపక్షంచేసిన విమర్శను శ్రీ భగత్ ఖండించారు పరోక్ష పన్నులలో జరాయిఉన్నదని ఒకటి కాదు రెండు శాతమేనని ప్రత్యక్ష పన్నులలోనే జరాయిలు ఎక్కువగా ఉన్నాయనీ ఆయన అన్నారు

ప్రభుత్వం గైకొన్న చర్యలు రాబోవు సంవత్సరాలలో జరాయిలు సాధ్యమైనంత తక్కువగా ఉండగలవని ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

పంచాంగం

గురువారం
25.4.1963

శ్రీ శోభకృత్ సంవత్సరం వైశాఖ శుద్ధ దియ సాయింత్రం 6-22 వరకు తదుపరి రాత్రి 1-7 వరకు పర్యంతం నక్షత్రం 8-21 మొదలు 4-46 వరకు పరిమిత తిథి

వ్యాపారస్థులకు:- వెండి బంగారాలు కొద్ది పెరుగుదల ప్రతి నూలు గుడ్డ నూనె దినుసులు తేజి మిరియాలు కందులు తేజి

రైతులకు:- మాతన ప్రారంభములకు మంచిదికాదు.

మంచి చెప్పుట:- ప్రయాణాలకు డబ్బు లావాదేవీలకు నూతన కార్యారంభములకు మంచిది కుటుంబ విషయాలకు స్థిరాస్తి పరిష్కారాలకు అధికారుల దర్శనమునకు మంచిదికాదు నవవ్యయాలు కలహములకు అవకాశములున్నవి

అష్టమ పంచాంగములు:- 1-7-6

ఆంధ్రభూమి

గురువారం ఏప్రిల్ 25 63

రెండు నాల్కల ధోరణి

త్రిగాయిదాలు ఏర్పడిన ప్రతి చోటికూడా వెళ్ళి మధ్యవర్తిత్వం నెరపడానికి అలటు పడిపోయి అరకమైన కృషిలో పేరు తెచ్చుకున్న కేంద్ర హోమ్ మంత్రి, పిడుక్కీ బియ్యానికి ఒకే మంత్రాన్ని పఠించడం క్రమంగా ఒక లలిత కళగా రూపొందిచారు. వివాదాస్పదమైన అధికార భాష బిల్లుపై మొన్న లోక్ సభలో ప్రసంగిస్తూ, బిల్లును వ్యతిరేకించే వారినీ సమర్థించే వారినీ—ఉభయులనూ సంతృప్తి పరచడానికి ప్రయత్నించారు. హిందీ యేతర ప్రాంతాల వారి నుద్దేశించి. "బిలును ప్రవేశ పెట్టడంలో మీకు అన్యాయం చేయాలన్న దురుద్దేశం లేదు" అని హామీ యిచ్చారు. అదే గుక్కలో హిందీ వాదులతో "ఐచ్ఛికంగా అందరూ అంగీకరిసే వెగాని ఏకైక భాషగా హిందీని బలవంతంగా రుద్ద లేము." అన్నారు. ఇరు పక్షాలతోనూ ఏకీభవిసున్నటున్నలాల్ బహదూర్ బిలును మాత్రం సమర్థిస్తున్నారు!

"అబ్బే, యిందులో బలవంతం లేదు." అంటూ నే దక్షిణ రాష్ట్రాల వైపు హిందీ రుదుసున్నారు "హిందీ దురహంకారం కూడదు హిందీయేతర ప్రాంతాల వారి సహకారం లేనిదే మీరు తొందర పడకండి" అని హిందీ వాదులకు హెచ్చరిస్తున్నారు. పెద్దలు రెండు నాల్కలతో మాటాడినా చెలిపోతుంది; మధ్యవర్తిత్వం మంచిదే గాని అతిగడుసుతనానికి పోతే మాత్రం చిక్కులొస్తాయి. ప్రతివివాదానికి విధిగా మధ్యే మార్గం ఉంటుందనుకోవడం పొరపాటు. కొన్ని కొన్ని సమస్యలకు ఒకే పరిష్కార మార్గం ఉంటుంది. ప్రస్తుతం మనమున్న పరిణామఘట్టంలో ఇంగ్లీషును అధికార భాషగా నిరవధికంగా కొనసాగించడం తప్ప మరొక మార్గం లేదు. హిందీని బలవంతం చేయడం వల్ల దేశంలో చీలికలు ఎక్కువవుతాయని తెలిసి కూడా పాలక వర్గం లెక్కచేయడం లేదంటే ఏమనుకోవాలి? పరిపాలనా సామర్థ్యం కంటే పడినా సరే దేశానికి అన్యాయం జరిగినా చీలికలూ ఉద్రేకాలూ పెరిగినా—చివరకు దేశం సమైపోయినా సరే హిందీని పెంచేయి అవాలని పాలకవర్గం పట్టుదల! రోగి చనిపోయిన పరవాలేదుగాని శస్త్ర చికిత్స జరుగుతే చాలు! పత్వర పరిష్కారాన్ని కోరుతున్న అతి ముఖ్యమైన సమస్య [illegible] ఉండగా యీ భాషా మార్పును పురస్కరించుకుని పెద్దలు తెచ్చుకుంటున్న ఉద్రేకాన్ని చూస్తుంటే వయస్సు వచ్చిన ఒక జాతిగా మనకు పౌర్జన్య వచ్చిందా అనే సందేహం కలగక మానదు

సోమ[illegible]రెన రామేశ్వరానంద మరీ రేగిపోయి ప్రవరిస్తున్నారు. ఇంగ్లీషును సమరించే వారంతా "నాకు [illegible]" తెలి పారవేశారు శేఖర్ గోవిందదాసుగారు పరేపరి: "నూటికి యిద్దరికి మాత్రమే తెలిసిన ఇంగ్లీషు భాష" అంటే సంఖ్యాన్ని పల్లవిపలే రంకెర అలాపిస్తుంటారు నూటికి యిరవై మందికూడా అక్షరాస్యులు లేని పుణ్య భారత దేశంలో యీ శాతాల లెక్క ఎత్తగ్గుహీనమో ఆ శేఖర్ గారికి అర్థంకాదు. చెప్తే విసిపించుకోరు ఏమైనా పౌరాహులది పైచెయ్యి కనుక వారి వంతం. వెగి తీరుతుంది అలా స్పష్టంగా అంగీకరించే ధైర్యం లేదు గాని. లాల్ బహదూర్ వంటి పెద్దలు రెండు నాల్కలతో మాటాడితే హిందీ యేతర ప్రాంతాల వారికి మరింత బాధగా ఉంటుంది

కాంగ్రెస్ విజయాలు

బడేలు జగజ్జాల ఉపయెన్నికలు రెండింటిలోనూ కాంగ్రెస్ పార్టీకి విజయం లభించింది. అదివరకు తమ చేతిలో ఉన్న బడ్వేలు సాంప్రదాయ స్వతంత్రపార్టీ పోగొటుకున్నది రాజాజీ శ్రీ ఎన్. జి. రంగా వంటి అతిరథులు వెళ్ళి తీసిన ప్రచారం చేసినా ప్రయోజనం లేకపోయింది. ఈ రెండు చోటులలోనే ఒక దశ మొత్తం మీద అక్కడక్కడ జరిగిన ఉపయెన్నికలలో కాంగ్రెస్ పార్టికే విజయపరంపర లభించింది బంగారం కంటోలు నిబంధనలు గాని, అదనపు పన్నుల భారం గాని వోటు చెయ్యడం దగ్గిరకొచ్చే సరికి ప్రజలంతగా పట్టించుకోలేదన్నమాట! కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు వోటర్లను ఆకర్షించలేక పోయారు. తర్కిన పక్షాల పక్షాల వారి విమర్శలు గాలికెగిరి పోయాయి. పాలకవర్గం పొరపాట్లు చేస్తున్నదా లేదా అనే పంగతటుంచి. పరిత్యాన్నూయంగా ప్రతిపక్షాల మీద ప్రజలకింకా విశ్వాసం ఏర్పడలేదని రుజువవుతున్నది

గణాంక పండితులు బయలుదేరి ఒక విధంగా జనకవర్గంలో మొత్తం వోటర్ల సంఖ్యనూ, ఆగూ అభ్యర్థులకు వచ్చిన వోట్లనూ—మొదలైన అంకెలతో కుస్తీ పట్టి కూడికలూ తీసివేతలూ చేసి-చివరకు మైనారిటీ వోట్ల సంఖ్యతోనే కాంగ్రెస్ అభ్యర్థులు నెగ్గారని రుజువుచేసి ప్రయోజనం లేదు అన్ని పార్టీలకూ సమానంగా వర్తించే పరిస్థితులవి. అలాగే యీ విజయాలను పాలకవర్గం దృష్టాంతంగా చూపి, తమ ఆరిక దేశీయ వైదేశిక విధానాలనన్నిటినీ ప్రజలు ఆమోదిసున్నారనినిర్ణయించుకున్నా అదీ సత్యదూరమే అవుతుంది సిద్ధాంతాలపై ఆధారపడి వోటు చేసే స్థితికి మన వోటర్లు యింకా రాలేదు

కాంగ్రెస్‌కు బహుళ్యమైన ప్రాబల్యం, ఎన్నికల ప్రచార యంత్రాంగం, ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ బలానికి కొంత పరకూ అవి కారణం. మరొక కారణం కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలకు ప్రజలలో ఆదరణలేదు. చైనా గొడవ వల్ల ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీకి గ్రహణం పట్టింది అచేత కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం అనివార్యం. ప్రతిపక్షాలకు యిందులో గుణపాఠం ఉంది. కాని, నిరంతర అపజయాల వల్ల వాళ్ళను నిస్పృహ ఆవరించి ఏ గుణపాఠమూ వేర్చుకోలేని స్థితిలో ఉన్నారు.

రాజకీయ పర్యావలోకనం

వ్యవసాయోత్పత్తికి సమన్వితపథకం

రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తుల పెంపొందించడానికి ఒక సమన్వితపథకం ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ మన్నారాయణ్ త్రింద ప్రభుత్వం రాష్ట్ర ప్రణాళికలో ఉన్న వెనుకబడి యున్నదని వ్యవసాయోత్పత్తులను పెంపొందించడంలో ఆ విషయంలో తృతీయప్రణాళిక రాష్ట్రాన్ని సాధించడంలో మిగతా రాష్ట్రాలకు నాయకత్వం వహించవలసి ఉన్నది

వ్యవసాయ నిర్వహణ ఉత్పత్తుల పెంపుదల అడుగు సంబంధించిన సమస్యలు రైతులు ప్రోత్సాహక చర్యలు మొదలయిన వాటిని గురించి ఆ సందర్భంలో చర్చించబడింది సాంద్ర వ్యవసాయ పథకం పశ్చిమ గోదావరి జిల్లాకు తోడు మరో పది జిల్లాలలో ఎంచుకున్న బ్లాకులలో ప్రవేశపెట్టబడనున్నది పథకమమయిన పేద్దయ్యవి సౌకర్యాలు గల బ్లాకులలో అపథకం ప్రవేశపెట్టబడుతుంది క్రిమిసంహారక ఔషధాలు పురుగుమందులు ఎరువులు సప్లయ్ చేయబడతాయి వీటికి రాష్ట్రంలో రసాయనిక ఎరువులు-సుమారు [illegible] లక్షలు టన్నులవి ఉన్నాయి కాని వాటి పంపిణీ పద్ధతి మెరుగు కావలసి ఉన్నది కొందరు రైతులు అవి దొరుకుతున్నాయి లేదు బ్లాకు మార్కెట్ లో విక్రయించబడుతున్నాయి. లేక ఆ ఎరువులు ఇతరత్రా వినియోగించబడుతున్నాయి అన్న ఫిర్యాదులు లెకుండా చూడటం అవసరం.

కనీస ధరల నిర్ణయం

రైతులను ప్రోత్సహించేందుకుగాను ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా రాజధానిలో ఉన్నతస్థాయిలో ఒక సంఘం వెలకొల్పబడింది ఇట్టి సంఘాన్ని ఇంతకు ముందెన్నడో ఏర్పాటు చేయవల్సింది ఐనా వ్యవసాయోత్పత్తులు కార్యక్రమం ప్రయోజన కరంగా సమన్వయ పరచడమనేది మంత్రులతో కూడిన ఆ సంఘం చేసే నిర్ణయాలపై కంటె జిల్లా స్థాయిలో సమితులు గ్రామాలస్థాయిలో నూతన నిర్వహణ కార్యక్రమాలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది కార్యక్రమాల సమన్వయం అనేది చెప్పడానికి తేలికే గాని ఆచరణలో కష్టమన్న విషయం మనకు అనుభవంలో తెలిసిన విషయమే సమితులలోని విస్తరణశాఖ సిబ్బందిని చురుకుగానూ ఉత్సాహవంతంగానూ పనిచేయడం పైన ఆ కార్యక్రమ విజయం ఎక్కువ ఆధారపడి ఉంటుంది ఆంధ్రదేశంలో పంచాయితీ రాజ్య వ్యవస్థలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి వాటి అధ్యక్షులు కీలకమైన పనిని నిర్వహిస్తున్నారు కాబట్టి ఈ కార్యక్రమాన్ని ప్రయోజనకరంగా అమలు జరిపే ప్రధాన బాధ్యత వాటిపై ఉంది

వ్యవసాయోత్పత్తుల పెంపుదల కార్యక్రమం క్రింద విత్తనాలు గోధుమ జొన్న పంటల అధికోత్పత్తిగాక పప్పు దినుసులు పంచదారచెలుకు నూనె గింజలు ప్రత్తి మొదలయిన వాటిని కూడా ఎక్కువగా పండి దసలని ఉన్నది ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం పంచదార ఫ్యాక్టరీలు సహకార పంచదార ఫ్యాక్టరీలు ఎక్కువగానే ఉన్నందున పంచదార చెఱకు అతి ముఖ్యమయిన ముడి సరుకు కావడంవల్ల దానిపంట అధికోత్పత్తి

(మిగతా పేజీలో)

సి. వి. హెచ్. రావు

వడ్లమంచి నేరుగా కాటోలు ధరలకు కొనగోలు చేయడం జరిగేది అట్టి వ్యవస్థ లేకతిరిగి ఏర్పాటు చేయకపోతే రైతులలో కొన్ని వర్గాలకు పరిమాదం ఉంది

ఇదు నిమిత్తం పంచదార మార్కెటు సబ్సిడీని వీలైనంత త్వరలో నిర్ణయం చేయాలి అంత త్వరలో దానిని నిర్ణయం చేయడం కష్టతరమైనా ప్రయత్నం జరగాలి

ఉన్నతస్థాయి సంఘం

వ్యవసాయోత్పత్తుల కార్యక్రమాన్ని చురుకుగా అమలు పరచడానికి రాష్ట్ర ధనిలో ఉన్నతస్థాయిలో ఒక సంఘం వెలకొల్పబడింది ఇట్టి సంఘాన్ని ఇంతకు ముందెన్నడో ఏర్పాటు చేయవల్సింది ఐనా వ్యవసాయోత్పత్తులు కార్యక్రమం ప్రయోజన కరంగా సమన్వయ పరచడమనేది మంత్రులతో కూడిన ఆ సంఘం చేసే నిర్ణయాలపై కంటె జిల్లా స్థాయిలో సమితులు గ్రామాలస్థాయిలో నూతన నిర్వహణ కార్యక్రమాలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది కార్యక్రమాల సమన్వయం అనేది చెప్పడానికి తేలికే గాని ఆచరణలో కష్టమన్న విషయం మనకు అనుభవంలో తెలిసిన విషయమే సమితులలోని విస్తరణశాఖ సిబ్బందిని చురుకుగానూ ఉత్సాహవంతంగానూ పనిచేయడం పైన ఆ కార్యక్రమ విజయం ఎక్కువ ఆధారపడి ఉంటుంది ఆంధ్రదేశంలో పంచాయితీ రాజ్య వ్యవస్థలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి వాటి అధ్యక్షులు కీలకమైన పనిని నిర్వహిస్తున్నారు కాబట్టి ఈ కార్యక్రమాన్ని ప్రయోజనకరంగా అమలు జరిపే ప్రధాన బాధ్యత వాటిపై ఉంది

వ్యవసాయోత్పత్తుల పెంపుదల కార్యక్రమం క్రింద విత్తనాలు గోధుమ జొన్న పంటల అధికోత్పత్తిగాక పప్పు దినుసులు పంచదారచెలుకు నూనె గింజలు ప్రత్తి మొదలయిన వాటిని కూడా ఎక్కువగా పండి దసలని ఉన్నది ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం పంచదార ఫ్యాక్టరీలు సహకార పంచదార ఫ్యాక్టరీలు ఎక్కువగానే ఉన్నందున పంచదార చెఱకు అతి ముఖ్యమయిన ముడి సరుకు కావడంవల్ల దానిపంట అధికోత్పత్తి

(మిగతా పేజీలో)

భారత, చైనాలమధ్య సరకురవాణాకు స్వస్తి

రాజ్యసభలో శ్రీ మనూభాయ్‌షా ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి. టి. ఐ) భారత, చైనాలమధ్య సరకురవాణాకు స్వస్తి అని చెప్పినట్టు అంతర్జాతీయ వాణిజ్య మంత్రి (శ్రీ) మనూభాయ్‌షా నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఇరుదేశాల మధ్య కుదుర్చుకొన్న వాణిజ్య ఒప్పందం 1959 అక్టోబరుతో పూర్తయిందనీ చైనా దురాక్రమణ అనంతరం సరకు రవాణా ఏమీ జరగలేదనీ ఆయన అన్నారు

నాగాలపట్లు భారత ప్రభుత్వ వైఖరి

నడిలే అవకాశంకలదని లండన్ టెమ్స్ వ్యాఖ్య

లండన్ ఏప్రిల్ 24 (జాపాన్) ప్రధాని నెహ్రూ ఎడ్ విజోల మధ్య ఇటీవల జరిగిన ప్రత్యుత్తరాల దృష్ట్యా ఉభయ పక్షాలలో పరిస్థితిలోను విరుపు కొంతకలదే సూచనలు కానవస్తున్నాయని టైమ్స్ పత్రిక వారా పోరాటంపై వ్యాఖ్యానిస్తూ పేర్కొన్నది

నాగా విదోహులు హింసాకాండకు స్వస్తిచెప్పి ఆయుధాలను స్వాధీనం చేసే పక్షంలో తాను జమించగలనని ప్రధాని నెహ్రూ ఇచ్చిన హామీని పేర్కొంటూ తమను అల్ప సంఖ్యాకులుగా భారతదేశం భావించటం నాగాలు సహించరని తమ మనోభావాలను పర్యవేక్షించేందుకు నియమించిన తటస్థ వర్గాన్ని కూడా వారు నిశ్చయించనీ ఈ పత్రిక హెచ్చరించింది

ఇంకా ఆ వార్తా పత్రిక ఇలా పేర్కొన్నది. వారి అభిజాత్యం దృష్ట్యా ఇంకా కొన్ని సంభాషణలు వారు జరిపి చవచ్చు నెహ్రూ బహిరంగంగా దీన్ని అంగీకరించకపోయినా ఆయన గట్టిగా ఈ విషయం ఆలోచించాలి:

స్వర్ణకారులకు కేంద్ర సహాయం

రాష్ట్రాలకు సంసిద్ధతను తెలియపరచినట్టు వెల్లడి

న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (పి టి. ఐ)

నిరుద్యోగులైన స్వర్ణకారులకు పునరావాస వసతి సౌకర్యాలను కలించే పథకాల అమలుకు, కేంద్రం సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నదని రాష్ట్రప్రభుత్వాలకు తెలిపామని, కేంద్రపారిశ్రామిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు రాజ్యసభలో సభ్యుడు శ్రీ వాజపేయ్‌కి తెలిపారు.

బంగారాన్ని కరిగించే విషయంలో చిన్న తరహా స్వర్ణకారులకు అనుమతులు, సర్టిఫికెట్లు ఇచ్చే విషయం 14 క్యారట్ల బంగారం ఉత్పత్తి పంపకాలకు ఏర్పాట్లుగావించే విషయాన్ని కూడా పరిశీలిస్తామని అన్నారు.

స్వర్ణకారులకు సహాయిక చర్యలను గైకొనే విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, కేంద్రంల మధ్య ఎట్టి అభిప్రాయ భేదాలు లేవని, ఆర్థికశాఖ ఉపమంత్రి (శ్రీ) బి ఆర్. భగత్ శ్రీనివాస్ ఘోష్‌కు తెలిపారు.

రాష్ట్రాల ముఖ్య మంత్రులలో శ్రీ మొరార్జీ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారని, స్వర్ణకారులకు సహాయం చేయడానికి గైకొనదగు అనేక చర్యలను గురించి, ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తుందని అన్నారు

సహాయక చర్యలను గురించి శ్రీ మొరార్జీ మాటాడుతూ, నిరుద్యోగులైన స్వర్ణకారులకు భూముల కొనుగోలుకు యితర పరిశ్రమలను స్థాపించుకోడానికి, గ్రాంటు ఇచ్చి రుణాల రూపంలో చేయదగిన సహాయాలను గురించి, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలకు తెలియచేశామని అన్నారు.

జనవాణి

హెచ్. ఎస్. సి. పత్రాల తర్జుమాలలో అవకతవకలు

అయ్యా!

ప్రతి సంవత్సరం హెచ్. ఎస్. సి మలి పర్వపు సంవత్సర పరీక్షలకు అనుభవజ్ఞులచే ప్రశ్నాపత్రాలు తయారు చేయబడుతూంటాయి వీరిలో కొందరు తెలుగుభాష పరిగా దానిపారుగూడా ఉండవచ్చు. ఇంగ్లీషు పత్రే దాలు వీరి పేపర్లను తెలుగులోకి మార్చటానికి కొందరు "ఉభయ భాషా ప్రవీణులు" ఏర్పాటుచేయబడ్డారు. వీరు తమ పాండిత్యాన్ని ప్రయోగించి తమకే అనుమానంగా ఉన్నచోట మళ్లాఇంగ్లీషుపదాలు వాడి తర్జుమాలు పాగిస్తూంటారు అవి విద్యార్థులకు పాఠ్యాంతరంగా ఉంటున్నాయి.

ఉదాహరణకు: ఈ సంవత్సరం భూగోళం పేపరు తర్జుమా పరిశీలించండి. 7వ ప్రశ్న [ఎ] బ్రిటిషు దీవులు మృదుతరమైన సమమైన శీతోష్ణ స్థితి కలిగియున్నవి.

మృదుతరమైన అంటే యేమిటో? [బి] హోయాంగ్ హో నైలు యొక్క దుఃఖము అని పేరు కలిగియున్నది. నైలు సారో, అంటే దుఃఖము అన్నమాట.

[సి] భారత దేశమునందు [illegible] కాలము కలిగినప్పుడు ఇస్టేబిలియం యందు వేసవికాలము కలదు-

అంటే వేసవికాలము కలుగును అని అర్థం చేసుకోవాలి అదవ ప్రశ్న భారతీయ ప్రధాన వేళ.

అటే భారతదేశపు ప్రధాన [illegible] అన్నమాట మరిపావం ఇంగ్లీషులో ఇండియన్ ప్లాండర్డు టైమ్ అని అంటారు అందుకని.....

వరి గోధుమ ప్రతిశేయాయబడుచున్నవి.

అంటే పండించబడుతున్నవి అని ఇంగ్లీషులో ప్రొడ్యూస్డ్ అని అంటారు.

ఇక కొన్నిటికి అందరకు అర్థం భగా తెలిసిన పాలక వర్గానికున్న ఆంగ్లీషు మాటలు వాడారు (1) అమెరికా సంయుక్తరాష్ట్రము యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ [అమెరికా] 2) తెయాకు [illegible] అంటే నీరు తేనీరు కాదు టీ లీఫ్ అన్నమాట (3) డెల్టా డెల్టా (4) హోమోగ్ హోల్ అనే శబ్దం ఇంగ్లీషులో అర్థ అవసరం.

కొన్ని కొత్త తర్జుమాలు కూడా ఉన్నవి దేశపటము(మ్యాప్)పటములు అన్న మ్యాప్స్ చిత్రము(పిక్చర్) బాట్ లైఫ్ మ్యాప్ అంటే ఏమో!

అందులో తర్జుమాను కూడా ఒక కళగా భావించి అది దేశకాలాన వాళ్ళకే ఇవ్వాలి అసలు రెండు భాషల్లో ప్రవేశమున్న వాళ్ళకి ఇస్తే చిక్కు లేదు ఇద్దరికీ పనిలో కల్పిస్తే ఇది తప్పదు

సెంటిబరావు
హైదరాబాదు

మొహినాబాద్ రోడ్డుపై నుండి పాలసరఫరా కేంద్రాన్ని తరలించరాదు

అయ్యా!

దేవళ్ళ తాలుకాలోని పెదమగారం గ్రామంలో ఇంతవరకు పాల సేకరణ కేంద్రం ఒకటి ఏర్పాటై ఉండినది ఈ కేంద్రం చాలా దూరంలో ఉండటం మూలాన దూర దూర గ్రామాలనుండి పాలు తీసుకవచ్చే రైతులకు మరియు సహకార సంఘాలకు అనేక ఇబ్బందులకు గురి కావలసి వచ్చింది ఈ విషయాన్ని అధికారులకు విజ్ఞప్తి చేసుకొన్నా, వారు దాన్ని మన్నించి, పాల సేకరణ కేంద్రాన్ని పెద్ద మంగళారంనుండి ఎత్తివేసి అందరికీ అందుబాటులో అనతి దూరంలో ఉన్నట్టి మొహినాబాదు రోడ్డుపై ఏర్పాటు చేయడం జరిగింది ఇందుకు అయా గ్రామాల ప్రజలు అధికారులకు అనేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు

అయితే ఈ పాలసేకరణ కేంద్రాన్ని పెద్ద మంగళారం పాలు తిరిగి తమ గ్రామంలోనే ఏర్పాటు చేసుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది అలా జరిగితే సమీపంలో పాలకేంద్రం అనేక కష్ట నష్టాలకు ఇబ్బందులకు అసౌకర్యాలకు గురికావలసి ఉంటుంది కావున ప్రభుత్వం ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించి పాలసేకరణ కేంద్రాన్ని మొహినాబాద్ రోడ్డుపై ఉంచవలసిందని పాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నాము

ఇట్లు
పాల వెండరు

ఆఫ్రికా వలసల నుండి వైదొలగక పోతే తీవ్ర పరిణామాలు తప్పవు

పోర్చుగల్ కు ఘనా ప్రతినిధి హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి ఏప్రిల్ 24 (పి టి ఐ.)

ఐక్యరాజ్యసమితిలో ఘనా శాశ్వత ప్రతినిధి శ్రీ క్వాయ్‌సాన్ సాస్కే నిన్న భద్రతామండలిలో ప్రసంగిస్తూ. గోవా మాతృదేశంలో విలీనపరచడంలో భారతదేశం చర్యను సమర్థించి ఆఫ్రికాలో పోర్చుగల్ ఉనికి ఇదేరకమైన పరిస్థితులకు దారితీయకలదనీ తద్వారా ప్రపంచశాంతికి ముప్పు ఏర్పడగలదనీ హెచ్చరించారు.

సరిహద్దు అతిక్రమణలగురించి పోర్చుగల్‌ను సెనెగల్ నిందించిన అనంతరం పోర్చుగీసు ప్రతినిధి ఇండియా పేరు ప్రస్తావించకుండా గోవాలో ఇండియా చర్యను పరోక్షంగా ప్రస్తావించి, ఇండియాపై చర్య గైకొనలేకని భద్రతామండలిని, ఐక్యరాజ్యసమితిని విమర్శించారు.

పశ్చిమరాజ్యాలు గోవా విషయంలో ప్రవేశపెటిన తీర్మానంపై వీటో ప్రయోగించిన రష్యాను, ఇండియాను బలపరచిన ఘనా మరి పోర్చుగీసు ప్రతినిధి ముఖ్యంగా విమర్శించారు.

పోర్చుగల్ విషయంలో సమితి న్యాయం చేకూర్చలేదనేమాట నిజం కాదని శ్రీ సాస్కే పేర్కొన్నారు.

గోవా ఆఫ్రికాలోని పోర్చుగీస్ వలసప్రాంతాలు మాతృదేశాలతో విలీనమైనందున వాటివిషయంలో దర్యాప్తు జరపవలసిన అగత్యంలేదని గోవా వలసప్రాంతాల విషయమై సమితి నియమించిన దర్యాప్తు సంఘం జనరల్ అసెంబ్లీ గత సమావేశానికి నివేదించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు ఈ నివేదికను జనరల్ అసెంబ్లీ గత సంవత్సరం ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని కూడా గుర్తుచేస్తూ పోర్చుగల్ కు సమితి న్యాయం చేకూర్చలేదనేమాట నిజంకాదని ఘనా ప్రతినిధి పేర్కొన్నారు

ఆఫ్రికాలో పోర్చుగీస్ వలసలు

ఆఫ్రికాలో పోర్చుగీస్ వలసపాలన కొనసాగడంవల్ల, గోవా విషయంలో ఇండియా గైకొనవలసిన చర్యలను గైకొనవలసి రాగలదని తాము నిదేపదే ప్రకటిస్తున్నామనీ ఆయన హెచ్చరించారు.

ఆంగోలా మొజాంబిక్, పోర్చుగీస్ గినీల నిరహిద్దులు ఆఫ్రికా రాజ్యాలతో కలసి ఉన్నందున ప్రపంచ శాంతి భద్రతలకు ముప్పు ఏర్పడుతుందని శ్రీ సాస్కే వివరించారు.

అందువల్లనే శాంతి పరిరక్షణ నిమిత్తం సరిహద్దులను అతిక్రమించ వద్దని పోర్చుగల్‌ను కోరుతూ ఘనా మొరాక్కోతోకలసి తీర్మానం ప్రతిపాదించడం జరిగింది.

అధికారభాషా బిల్లుపట్ల నిరసనగా మద్రాసులో పికెటింగ్

తమిళ జాతీయపార్టీ పలెంటిర్లు 57 మంది అరెస్టు

మద్రాసు, ఏప్రిల్ 24 (పి టి ఐ.)

మదురైలో కేంద్రవిద్యామంత్రిత్వశాఖకు చెందిన హిందీ బోధనాపథకం కార్యాలయం ఎదుట పికెటింగ్ జరిపిన తమిళ జాతీయపార్టీ వలంటీర్లలో నేటి సాయంత్రానికి అటిగాంటవరకు 57 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

ప్రస్తుతం పార్లమెంటు పరిశీలనలో ఉన్న అధికారభాషా బిల్లుపట నిరసన సూచకంగా తమిళ జాతీయపార్టీ ఈ పికెటింగ్ నిర్వహిస్తున్నది.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ కార్యవర్గం ఎన్నిక

హైదరాబాదు ఏప్రిల్ 24 (ఎయస్ యస్) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యనిర్వాహక సమావేశంలో 1963-64 సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు తిరిగి ఎన్నికైనారు.

డాక్టరు యం. రామదేవరావు గౌరవ కార్యదర్శి డాక్టరు ఆర్ యస్. దేవరే-గౌరవ సహాయక కార్యదర్శి కోశాధికారి డాక్టరు యస్. సత్యనారాయణ గౌరవ సహాయక కార్యదర్శి [ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంతం] డాక్టరు ఎయస్ పుట్టంబేకర్ గౌరవ సహాయక కార్యదర్శి [ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతం] డాక్టరు ఎ శ్రీనివాసులు గౌరవ సహాయక కార్యదర్శి [శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతం].

ధవళేశ్వరంవద్ద గోదావరిపై రోడ్డు-రెగ్యులేటర్ వంతెన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు ఏప్రిల్ 24

గోదావరి నదిపైన ధవళేశ్వరం ఆనకట్ట సమీపంలో రోడు బ్రిడ్జి నిర్మాణాన్ని తలపెట్టినట్లు, రాష్ట్ర నీటి వనరులు సిద్ధుచ్చక్ శాఖల మంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి నేడు పత్రికా విలేకరులకు తెలిపారు.

ఈ పథకానికి రు. 15 కోటుకుపైగా ఖర్చు కాగలదని, 10 లక్షల యకరాల భూమికి పంట నీటిని సమృద్ధిగా సరఫరా చేయడమేగాక రెండవ పంటకు కూడా లక్ష యకరాల వంకూ నీటిని సరఫరా చేయడానికి వీలుకలుగుతుందని అన్నారు

పథకపు ప్రాథమిక పరిశీలన పనులు ప్రారంభమయినవని నాల్గవప్రణాళికా కాలంలో ఈ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంకల్పించామని సాధ్యమైనంత త్వరగా దానిని పూర్తి చేయాలని కూడా ప్రభుత్వం ఆతురత చెందుతున్నదని అన్నారు

ప్రణాళికా కాలంలో రగిన ఆర్థిక సహాయం లభిస్తుందా లేదా అన్న విషయాన్ని పరిశీలించాల్సి ఉన్నదని ఒక వేళ కేంద్రం రుణసహాయం చేయనిపక్షంలో ఈ పథకాన్ని పూర్తిచేయడానికి అవసరమైన మొత్తాన్ని ఆయకట్టు క్రింద ఉన్న రైతుల వద్ద నుండి వసూళ్ల ద్వారా సేకరించడానికి సంకల్పించామని అన్నారు.

ఈ పథకం పట్ల రైతులు అత్యంత ఉత్సాహాన్ని చూపిస్తున్నారని నిర్మాణపు పనిని కొనసాగించేందుకై ఎంత మొత్తానైనా రుణంగా ప్రభుత్వానికి కూడా వారు సిద్ధంగా యివ్వడానికి ఉన్నారని అన్నారు

అన్నిటికీ ఇదుకోట్ రూపాయల మేరకు రుణసహాయ వాగ్దానం వారి నుండి వచ్చిందని అన్నారు.

తాము వచ్చేవారంలో ఎప్పుడో గోదావరి డెల్టా ప్రాంతంలో పర్యటించనున్నమని అప్పుడు రైతుల ప్రతినిధులతో ఈ రుణసహాయ సమస్యను గురించి చర్చించ గలమని అన్నారు

ధవళేశ్వరం వద్ద రోడు-బ్రిడ్జి రెగ్యులేటరు వంతెన నిర్మాణాన్ని తలపెట్టినందున, గోదావరి పై రెండవ రైలు వంతెన సమీపంలో కేంద్రం ప్రతిపాదించిన రోడు వంతెనల నిర్మాణం ఇక అవసరం లేదని అన్నారు.

గోదావరి పై రైలు-రోడు వంతెనను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని, అయితే, ధవళేశ్వరం దృష్ట్యా, కేంద్ర రైలు వంతెన నిర్మాణానికి సూత్రమే అంగీకరించిందని అన్నారు,

దివ్యవాణి

"రాముడు అడవికి పోవడం తప్పనిసరి" అని అంటే [illegible] ఆత్యయిక పరిస్థితులు వీరి [illegible] చెప్తున్నాయి.... ఇక దాని తరువాత నదీజలాల పంచాయితీలు పెద్ద పెద్ద పాత్రలు గొడవలు తలముల్కలవాటిగా ఉన్నాయి పిటిన్నింటి మధ్యన మీ సేనూ ఉన్నానంటూ ఈ భాషా బిల్లు ఒకటి తలెత్తింది ఇంతవరకూ లైనా బాధకులవైపు సాగిన ఉద్రేకవేళాలు ఇటు భాషాబిలువైపు అమాంతంగా పరిళ్ళాయి పార్లమెంటు భవనం అధువాతన పరిజ్ఞాన్యమ్మవు రణక్షేత్రపు సమూహంగా కూడా వెల్లివిరిస్తోందట ఎంతైనా ఎంత ఆధునిక జాగరూకత పడదోసుకు వచ్చిన అలవాటి సంప్రదాయాలు కూడా వీగిపోకుండా నిలదొక్కుకుని ఉండే కర్మభూమి కనుక మనది, హోమాలు, యజ్ఞాలు నిర్విఘ్నంగా ఎక్కడైనా, ఎప్పుడైనా కొనసాగుతూనే ఉంటూ

బంగారం అక్రమ రవాణా తగ్గుదల

లోకసభలో శ్రీ మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

గోల్డ్ కంట్రోల్ ఉత్తర్వును జారీచేసిన తరువాత బంగారం అక్రమ రవాణా చాలావరకు తగ్గిందని ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ప్రభుత్వానికి వివరాలు తెలుపకుండా దాచిఉంచిన బంగారం విషయంలో కూడా ప్రభుత్వం తగు జాగరూకత కనపరుస్తూ ఉన్నదని ఆయనఅన్నారు.

బెంగుళూరులో అంతర్జాతీయ ప్రత్తి సలహాసంఘ సమావేశం

వాషింగ్టన్, ఏప్రిల్ 24

అంతర్జాతీయ ప్రత్తి సలహాసంఘం శాఖాపరమైన 22వ ప్లీనరీ సమావేశం ఏప్రిల్ 29 నుంచి మే 3వ తేదీ వరకు బెంగుళూరులో జరుగుతుంది. దానికి అమెరికను ప్రతినిధిగా హాజరుకావడానికి అమెరికా వ్యవసాయశాఖ ఉపమంత్రి జాన్ ఎ డంకన్ ఇండియాకు బయలుదేరారు

ఈ సంఘంలో ఇండియాతో సహా 38 దేశాలకు సభ్యత్వం ఉన్నది కిందటి సంవత్సరం వాషింగ్టన్‌లో జరిగిన 21వ ప్లీనరీ సమావేశంలో శ్రీ డంకన్‌ను అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఇండియాకు వస్తూ ఆయన దారిలో సమీప ప్రాచ్య దేశాలను దర్శిస్తారు.

ప్రత్తిసంబంధ దిగుమతి, వాడకం విషయాలలో ఆర్థిక ప్రయోజనాలున్న ప్రభుత్వాల సంఘం ఇది. ప్రత్తి సమస్యలను ముఖ్యంగా అంతర్జాతీయ ప్రాధాన్యం గల సమస్యలను పరిష్కరించుటానికి పరస్పర సహకారం నెరపుటకానికి ఉద్దేశించబడిన సంఘం.

ఇదివరకే 17 రోజులపాటు ప్రపంచం చుట్టి వెడుతున్నారు. అమెరికా ప్రతినిధి జాన్ ఎ డంకన్ ప్రత్తి సలహాసంఘం అధ్యక్షుడు కూడా ఆయన అనేక దేశాల వ్యవసాయ శాఖాధికారులతోను, ప్రతినిధులతోను సంభాషణలు జరుపుతారు. అమెరికాలో శ్రీ డంకను న్యూఢిల్లీ, హైదరాబాదు, మద్రాసు కలకత్తా నగరాలకు కూడా వెడతారు.

దక్షిణ వియట్‌నామ్ రేవు నుండి అమెరికా సప్తమ నౌకాదళం పయనం

సైగాన్ ఏప్రిల్ 24 (రాయిటర్)

నౌకాదళ సైనికులను గొని అమెరికను సప్తమ నౌకాదళం ఓడలు దక్షిణ వియట్‌నామ్ రేవుపట్టణం బయలు దేరినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా నేడు ఇక్కడ తెలియవచ్చింది.

ఈ నౌకాదళం ఓడలు సయాంగ్ నదీముఖద్వారానికి దిగువగా వెయినిస్తాయో లేదో తమకు తెలియదని వారు అన్నారు.

అయితే ఆ నౌకలు యిప్పుడు ఆ ప్రాంతంలో ఉన్నవని అవసరమయ్యే సమయంలో కొన్ని గంటలలోనే సాయోలాండులో తమ దళాలను దింపగలవని వారు అన్నారు.

ఆలయంలో స్వర్ణాభరణం అపహరణ

(ఆంధ్రభూమి విలేఖరి.)

అనంతపురం ఏప్రిల్ 24

అనంతపురం శ్రీ శాంతి విశ్వేశ్వర స్వామి ఆలయం (టవున్) విలేఖరులకు ఆలయంలో రాములవారి విగ్రహానికి అలంకరించిన బంగారు చిలక ఒకటి గత ఆదివారం ఎవరో తస్కరించారని చెప్పారు దానివెల 800 రూపాయలు

రెండు నెలల క్రితం అదే ఆలయంలో ఆంజనేయస్వామి శాలూకు వెండి కిరీటం దొంగిలించబడింది. స్థానిక పోలీసు అక్కడ రిపోర్టుచేయగా పోలీసులు వేరు స్థితి దొరకలేదని తెలిపారు. పోయిన వెండి కిరీటం సానంలో మరో శకుడు ఇంకొక వెండికిరీటాన్ని ఆలయానికి సమర్పించారు

కొత్తపేట సమితిలో పంచాయితీల పన్నులు నూటికినూరు వసూలు

జిల్లా కలెక్టరు ప్రశంస

(ఆంధ్రభూమి విలేకరి)

రాజమండ్రి ఏప్రిల్ 24

తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట పంచాయితీ సమితి ప్రాంతంలోని అన్ని పంచాయితీల పన్నులు నూటికినూరు శాతం వసూలుచేసి 7+4 మొత్తము జాతీయోద్యమ తరగతి పంచాయితీలు రావడంతో రుపాయల సంపాదనకు దుకున్నాయి. కారులు నుండి మొత్తం 55-13 వెల కంటోల్ తగ్గింపు 61-62లో రు. 20 928 వచ్చిన ఖర్చులు జరిగి చాల బకాయి చర్యలు గా

బ్యాంకు కౌంటరు వద్ద రు 4000లు దొంగతనం

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి ఏప్రిల్ 24

ఈ నెల 20 తేదీ మధ్యాహ్నం 11-30 గంటకు మార్టేరు వ్యాపారస్తుడు శ్రీ మంజా సత్తిరెడ్డి రాజమండ్రిలో ఆంధ్రాబ్యాంకులో కౌంటరుఎదురుగా వున్న బల్లపై కూర్చుని రు 4000 మొత్తమును వివిధ రశాలు వున్నవి లెక్కించుకుంటున్నాడు ఒక అపరిచిత వ్యక్తి కింద పడివున్న మూడు రూపాయల కాగితములు 10 నల్లపై నలూ చూపిబల్లమీదనుంచి పడాయన్నాడట శ్రీ రెడ్డి అవితీసుకొని పోతూవుండగా ఒక రూపాయి నోట కట్టలు రెండు పది రూపాయల నోట్లూ తీసుకొని పరుగెడుతున్నాడట అతడిని తరిమి పట్టుకున్నారు. ఆ అపరిచిత వ్యక్తి మదన ముఖర్జీ అనే బంగాలీ వాడని తేలింది కలకత్తా బాసి అట టౌన్ పర్కిలు యిన్స్పెక్టరు శ్రీ ఎం. నరహరిరాజు స్వయంగా అరెస్టుచేశారు సబుయిన్స్పెక్టరు ఎల్. జె. పాతుడు అదనపు ఎస్. ఐ. ఆప్పారావు దర్యాప్తు జరుపుతున్నారు.

పోచంపల్లి వద్ద సమాచార శాఖవారి ఎగ్జిబిషన్ ప్రదర్శనం

నల్గొండ, ఏప్రిల్ 24 (ఎ ఎఎ ఎస్.)

భూదాన్ వారోత్సవ సందర్భంగా దేశంలో జరుగుతున్న రక్షణ ప్రయత్నాల కృషిని గురించి తెలిపే ఒక ప్రదర్శనాన్ని సమాచార జిల్లా పౌర సంబంధాల శాఖవారు పోచంపల్లిలో ఏర్పాటు చేసారు.

వ్యవసాయ శాఖవారు కూడా వ్యవసాయోత్పత్తులను అధికం చేసే పద్ధతులను వివరిస్తూ ఒక మంటపాన్ని ఈ ప్రదర్శనంలో ఏర్పాటు చేసారు.

జోర్డాన్‌లో అల్లరులు

బ్రిటిష్ దళాల సహాయం కోరే సంకల్పంలేదని హుసేన్ రాజు ప్రకటన

అమ్మాన్, ఏప్రిల్ 24 (రాయిటర్)

ఇదివరకటి కంటె ఇప్పుడు తన స్థానం బలపడిందని జోర్డాన్ రాజు హుసేన్ నిన్న చెప్పారు.

దొంగ చాటుగా విద్యార్థి వర్గాలలో ప్రవేశించి, వైద్యాన్ని వెన్నుపోటు పొడవడానికి యత్నించిన శక్తులు అరబ్ ప్రపంచంలో సోదర రాజ్యాలతో జోర్డాన్ సహకారానికి ఉన్న అవకాశాన్ని ధ్వంసం చేయడానికి తలిపోలి, తెలియక తోడ్పడినవారని హుసేన్ రాజు వ్యాఖ్యానించారు. ఆయన పతిళా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

రద్దయిన పార్లమెంటులో కొందరు సభ్యులు కొందరు ఉపాధ్యాయులు నిర్బంధంలో ఉన్నారని వారిపై విచారణ సాగుతున్నదని ఆయన తెలియచేసారు జననష్టం కలిగిందనీ చాలా కొద్ది మంది మరణించారనీ ఈ సంఘటన అమ్మాన్‌లో జరగలేదని హుసేన్ వివరించారు.

బ్రిటిష్ దళాల సహాయం కోరే సంకల్పం తనకు లేదనీ జోర్డాన్ తన సమస్యలను స్వయంగా పరిష్కరించుకొనగలదనీ కూడా ఆయన చెప్పారు

అరబ్ సమైక్యతకై పిరియా ఇరాక్ ఈజిప్టుల సమాఖ్య సాగుతున్న నూతన యత్నాలను జోర్డాన్ హర్షిస్తున్నదనీ అనకాశాన్ని లభించిన పక్షంలో సహకరించడానికి కూడా సిద్ధంగా ఉన్నదనీ హుసేన్ ప్రకటించారు

బెరూషలెం ప్రాంతంలో ఇజ్రాయెల్ వైద్యాల సమీకరణ సాగుతున్నదనీ అరబ్బు దేశాలపై చర్య గైకొనడానికి ఇజ్రాయెల్ ఈ తరుణం వినియోగించుకొనవచ్చునని హుసేను చెప్పారు

శాంతి ప్రయోజనాలకై అణుశక్తి వినియోగం

ఈజిప్ట్ యుగోస్లావియాల ఒప్పందం

కైరో ఏప్రిల్ 24 ఎ. పి.

శాంతి ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగం చేసుకొనటానికి సంయుక్త అరబ్ రిపబ్లిక్, యుగోస్లేవియాలు ఒక సహకార ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ఈ జిప్టు శాస్త్రపరిశోధనలమంత్రి యుగోస్లేవియా అణుశక్తి కమిషన్ అధ్యక్షులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

రాకెట్ల విషయంలో నూతన పరిశోధన

వాషింగ్టన్, ఏప్రిల్ 24

ప్రతిభావంతుడైన ఒక యువశాస్త్రవేత్త రాకెట్ల విషయంలోనూ, ఉపగ్రహాల విషయంలోనూ కొన్ని సాంకేతిక సమస్యల గురించి పరిశోధనలుచేస్తూ తన పని తలంపుగా మరొక కొత్తరంగతి కనిపెట్టారు. ఎయిర్ కండిషనర్ నుంచి వచ్చే కంపపాలకు సంబంధించినది ఆ విషయం.

ఎయిర్ కండిషనర్ నుంచి కంపపాలు రాకుండా చేయడంకోసం ఆయన ప్రయత్నిస్తూ చాల కష్టపడి ఒక పద్ధాటుచేయగా, దానివల్ల సరిగా శీఘ్రంగా కొన్ని లెక్కలు కట్టడానికి సాధ్యపడుతూంది.

ఆయన పేరు డాక్టర్ స్మిట్. ఆయన డాక్టర్ డిగ్రీ సంపాదించాలని వేరువి శాలాల్లో వాషింగ్టన్‌లోని నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాండర్డ్స్‌లో పని చేస్తున్నారు. యంత్రాలు పనిచేస్తున్నప్పుడు జనించే కంపపాలను కొలిచే యాంత్రికపు మీటర్లను వృద్ధిపరచడంగురించి ఆయన పని చేస్తున్నారు. రాకెట్లు. ఉపగ్రహాలు మొదలైనవి పంపే సిగ్నల్ లను గ్రహించడం, సిగ్నల్ లను పంపడం మొదలైనవాటిలో కూడా ఈ మోటర్లు ఉపయోగిస్తాయి.

ఈ మోటరు అభివృద్ధిగురించి ఆయన పరిశోధన ప్రారంభించిన మొదటి వేసవి కాలంలో అదీ మారుగెట్లు పెచ్చు సామర్థ్యంలో పని చేసేటట్టు ఒక ఉత్తమ కాలిబ్రేటింగు సాధనాన్ని దానికి అమర్చారు

ఆయన ఆకుపాలు కాలంలో పెన్సిల్వేనియాలోని కార్నెగీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి వెళ్ళేవరకు ఆ సాధనాలు బాగానే పని చేస్తున్నాయి. ఆ తరువాత వేసవికాలంలో ఆయన తిరిగి వాషింగ్టన్‌లో ఈ పరిశోధనాలయానికి వచ్చేవరికి కొత్త ఎయిర్ కండిషనర్ నుంచి జనించే కంపపాలవల్ల తను అమర్చిన సాధనం సరిగా పనిచేయడం లేదనిపించింది. అందువల్ల ఒక ఎలక్ట్రానిక్ ఫిల్టర్ ద్వారా ఆ నిరుపయోగమైన కంపపాలవల్ల ఇబ్బంది లేకుండా చేసుకోవలచారు.

శ్రీ స్మిట్ తను తెచ్చిన ఫిల్టరును దానికి అమర్చుతూ, ఎయిర్ కండిషనర్ కంపపాలను కొలిచారు. మీటరులో ముల్లు పైకి క్రిందకు ఒక క్రమంలేకుండా ఆడడం మొదలుపెట్టింది. దీనికంతకు ఏదో కారణం ఉన్నదని ఆయన వెంటనే ఊహించారు

ఎయిర్ కండిషనర్ నుంచి వస్తున్న కంపపాలను ఫిల్టరు ఉపయోగించుకొంటున్నదని ఆయన గ్రహించారు ఆ కంపపాలు ఆ ఫిల్టరు కలయడంతో మీటరు యొక్క శక్తి వృద్ధిఅయినదనీ తత్ఫలితంగా అముల నివలైన లెక్కలు చూపడానికి హెచ్చుగా ఆడుతున్నదనీ ఆయన కనిపెటారు.

ఎయిర్ కండిషనర్ నుంచి వచ్చే కంపపాలను కంట్రోలు చేయడం కష్టం కనుక ఆయన అనుకొన్న రీతిగా కంపపాలను సృష్టించే మరొక సాధనాన్ని తెచ్చి ఫిల్టరుకు అమర్చారు.

నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాండర్డ్స్‌లోని ఒక శాస్త్రవేత్త ఇలా అన్నారు: "శ్రీ స్మిట్ మెలకువవల్ల తెలివితేటల వల్ల మీటర్ల ద్వారా లెక్కలు తీసే పద్ధతి చాలా వృద్ధి అవుతుంది మీటర్లు అతి చక్కగానూ నిర్దుష్టంగానూ పని చేసేటట్టు మాత్రమే కాక, వాటిని పరిశీలించే వానికి విసుగుదల లేకుండా ఇట్టే పనియైన లెక్కలు కట్టేటట్లు ఆయన కనిపెట్టిన పద్ధతి ఉపయోగిస్తుంది.

స్వామివివేకానంద శత జయంతి

హైదరాబాదు, ఏప్రిల్ 24 ఎ ఎస్. ఎస్

స్వామి వివేకానంద శతజయంత్యుత్సవ ఉపసంఘం మలకపేటవారి అధ్వర్యాన గత ఆదివారం గడి అన్నారంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవం జరిగింది. శ్రీ రామ్‌గోపీకిషన్ అధ్యక్షత వహించారు.

జాతీయాంధ్రం ఏర్పాటైన ఈ సభ. పిల్లల భజన కార్యక్రమంతో ప్రారంభమైంది.

బారిస్టర్-ఎట్-లా శ్రీ పి.ఎస్.టి. సాయి స్వామి వివేకానందుని జీవితాన్ని గూర్చి సంక్షిప్తంగా వివరించారు ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం హిందీ కార్యక్రమాల ప్రయోక్త శ్రీ రామమూర్తి రేణు, శంకరాచార్యులవారికి వివేకానందునికి గల సన్నిహిత బాంధవ్యంగురించి ప్రసంగించారు ఆంధ్రవిధిర విద్యార్థుల ప్రభుత్వ పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీ టి. ఆర్. కుప్పుస్వామి, జగదీశ్వరం గుప్త కూడా ఉపన్యసించారు. తొలుత శ్రీ పి. కృష్ణమూర్తి పతికులకు స్వాగతం చెప్పారు. స్థానిక కార్యదర్శి శ్రీ కె. ఆర్ విజయకుమార్ వందన సమర్పణ చేశారు.

దక్షిణ వియత్నాం గస్తీ కేంద్రంపై గెరిల్లాల దాడి

సైగాన్ (దక్షిణ వియత్నాం), ఏప్రిల్ 24 (రాయిటర్)

దక్షిణ వియత్నాం దక్షిణ రాష్ట్రాలలో కమ్యూనిస్టు గెరిల్లాదళాల దాడులలో ప్రభుత్వ సైనిక గస్తీ కేంద్రం ఒకటి ధ్వంసమైనదని ఇక్కడ సైనిక వర్గాల ద్వారా తెలుస్తున్నది.

గెరిల్లా దళాలు గత వారం భారీ ఎత్తున దాడి జరిపి, ప్రభుత్వ వర్గానికి చెందిన 250 మంది సైనికులను చంపిన ప్రదేశంలోనే నిన్న తిరిగి దాడులు జరిగాయి.

గత వారం దాడులలో వంద మంది సైనికుల దళాన్ని చిత్రవధ చేసినట్టు అయితే జననష్టం వివరాలు ఇంకా అందలేదని సైనిక వర్గాల వారు చెబుతున్నారు.

సైగాన్‌కు సైరుతిదిశలో 150 మైళ్ళ దూరంలోని బిల్ వియా సమీపాన సైనిక గస్తీకేంద్రాన్ని గెరిల్లా దళాలు ధ్వంసం చేసాయి. ఈ దాడులలో 12 మంది మరణించారనీ, 31 మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

పిడుగు పాటుకు పశువుల మరణం

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, ఏప్రిల్ 24

యిచ్చటకు సుమారు 12 మైళ్ళ దూరంలో యున్న గొంది గూడెం గ్రామంలో పశువుల దొడ్లలో పిడుగు పడిన సందర్భంలో 9 పశువులు మరణించినట్లు తెలిసింది.

భద్రాచలం సబ్ డివిజను మహారు ఒక వారం రోజుల నుండిగాలి తుఫాను వర్షం పిడుగులకు గురి అవుతూంది.

తుపాకీ మందు ప్రేలి ముగ్గురి మృతి

మధ్యప్రదేశ్ బాలేవ్‌గడ్ కోటలో దుస్సంఘటన

నాగ్పూర్ [మధ్యప్రదేశ్], ఏప్రిల్ 24 [పి టి ఐ.]

తికమ్‌గడ్ జిల్లాలోని పాత బాలేవ్‌గడ్ కోటలో గత సోమవారం నాడు ఈ ప్రేలుడు సంభవించగా ముగ్గురు వ్యక్తులు మరణించారనీ పలువురు స్వల్పంగా గాయపడారనీ ఇక్కడ అధికారికంగా తెలియ వచ్చింది.

కోట భూగర్భంలో తుపాకీ మందు నిలవలు ఉన్నట్టు చెబుతున్నారు.

ఈ ప్రేలుడువల్ల కోట రాతిగోడలు అనేక చోట్ల ధ్వంసమైనాయి.

పోలీసు డెప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలికి వెళ్ళారు.

యునెస్కో సమావేశం వోటింగ్‌లో రాజకుమారి అమృతకౌర్ చర్య

ప్రభుత్వం అసంతృప్తి తెలియపరచినదని లోక్ సభలో శ్రీ మాలి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి. టి. ఐ)

ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో ప్రాచీన దేవాలయాల పరిరక్షణ సమస్యపై యునెస్కో సమావేశంలో ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా వోటుచేసినందుకు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్‌కు ప్రభుత్వం అసంతృప్తి తెలియపరచిందని విద్యాశాఖమంత్రి డాక్టర్ కె.ఎల్ శ్రీ మాలి నేడు లోక్ సభలో తెలియచేశారు.

చారిత్రక అవశేషాలను భద్రపరచే విషయమై యునెస్కో సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన వోటింగ్‌లో భారత ప్రతినిధివర్గం తటస్థంగా ఉండినదా? అని శ్రీ హెచ్. వి. కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ డాక్టర్ శ్రీ మాలి పై విధంగా చెప్పారు.

భారత ప్రతినిధివర్గం తర్కవల్ల తీర్మానం వీగిపోయిందని చెబుతూ, ప్రతినిధి వర్గానికి ఎవరు నాయకత్వం వహించారని శ్రీ కామత్ ప్రశ్నించారు

ప్రతినిధివర్గానికి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ నాయకత్వం వహించారని విద్యాశాఖమంత్రి జవాబు చెప్పారు తీర్మానాన్ని బలపరచవలసిందిగా ప్రతినిధివర్గానికి ప్రభుత్వం తెలియచేసిందనీకాని శ్రీమతి అమృతకౌర్ వోటింగ్‌లో తటస్థత వహించారనీ ఆయన వివరించారు.

శ్రీమతి అమృతకౌర్ ప్రభుత్వ అభిమతానికి విరుద్ధంగా ప్రవర్తించారనీ అమె ఆవిధంగా చేసి ఉండకూడదనీ అమెకు ప్రభుత్వం తెలియపరచినట్టు డాక్టర్ శ్రీమాలి పేర్కొన్నారు.

ఫ్యాక్టరీ నిబంధనల నుండి ప్రభుత్వ టంకశాల మినహాయింపు

హైదరాబాదు, ఏప్రిల్ 24 (ఎ. యస్. యస్)

ఫ్యాక్టరీచట్ట నిబంధనల నుండి భారత ప్రభుత్వ టంకశాలను ఈ నెల 17 వ తేదీ నుండి మూడు నెలలపాటు మినహాయింపు యిచ్చారు.

చైనానుండినల్లమందు అక్రమ రవాణా

అమెరికా ఆరోపణ

న్యూయార్క్, ఏప్రిల్ 24 (నఫెన్)

నల్లమందును అక్రమ రవాణా చేయడం చైనా విదేశ మారద్రవ్యార్జన పద్ధతులలో ఒకటి అని అమెరికా ఆరోపించింది.

అమెరికా పార్లమెంటు ద్రవ్య వినియోగ సంఘానికి సమర్పించిన ఒక నివేదికలో పై ఆరోపణ చేయబడింది.

ఆ తరువాత పెకింగ్ ఈ ఆరోపణను ఖండించింది కూడా.

అమెరికాయే నల్లమందు పదార్థాలను ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నదని పెకింగ్ ఆరోపించింది.

గోవావిమోచనోద్యమ బాధితుల పిల్లలకు విద్యా సౌకర్యాలు

రాష్ట్రప్రభుత్వ ఉత్తరువు

హైదరాబాదు, ఏప్రిల్ 24 (ఎ యస్. యస్) రాజకీయ బాధితుల పిల్లలకు విద్యా సౌకర్యాలను కలిస్తూ, 1961 ఆగస్టు 4 వ తేదీన చేసిన ఉత్తరువును, గోవావిమోచనోద్యమ బాధితుల పిల్లల కూడా వర్తింపచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు చేసింది.

కూనవరం పంచాయతీ ఎన్నికలు వాయిదా

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, ఏప్రిల్ 24

కూనవరం పంచాయితీ ఎన్నికలు పరోక్షత్వ ఉత్తరవుల మీద వాయిదా పడినట్లు ఇప్పటికు అందిన వార్తలకు బట్టి తెలుస్తూ వుంది సమితి అధ్యక్షత్వానికి వామి చేసిన వాళ్ళు అభ్యర్థులలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సూరన్న అనే వ్యక్తి చనిపోయిన కారణంగా యీ వాయిదా పడింది

యీ అనుకోనని వాయిదా పడడం వల్ల ఒక ఓటు మెజారిటిలో యున్న కమ్యూనిస్టు పార్టీ అనకాశాలకు దెబ్బ తీసినట్లేనని రాజకీయ వర్గాలు అందరూ వేస్తూ యున్నవి.

ఈ ఉత్తరవు 1963 - 64 విద్యా సంవత్సరం నుండి అమలులో ఉంటుంది.

'V' చిహ్నాలు

మీ విజయ కాంక్షకు సంకేతం 'V' చిహ్నం.

ఎల్లప్పుడూ ఒకటి ధరించండి

వెల ఒక రూపాయి మాత్రమే

జిల్లాలలో కలెక్టర్లూ, జంటనగరాలలో హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ మేయరూ వీటి విక్రయానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

"హిందీ భాషాసమస్య విభేదాలకు దారి తీయడం విచారకరం"

మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 24 (ఎ. యస్. యస్)

ఒకప్పుడు హిందీ భాషా పట్ల అభిమానాన్ని వ్యక్తపరిచి ఆ భాషను నేర్చుకోవడానికి ప్రయత్నించడాన్ని దేశభక్తి యుత చర్యగా భావించే పరిస్థితి అయితే ఆభాషా సమస్యే నేడు దేశంలోని వివిధ ప్రాంతాల వారి మధ్య విభిన్నాభిప్రాయాలను సృష్టించిందని రాష్ట్ర న్యాయ సమాచార శాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

బషీర్ బాగ్ ప్రభుత్వ టీచర్ల శైక్షణిక కళాశాలలోని హిందీ విభాగపు వజ్రోత్సవాలకు ఆయన నిన్న అధ్యక్షత వహించారు.

హిందీ ఉపాధ్యాయులు ప్రస్తుత సమయంలో బృహత్తర బాధ్యతలను నిర్వహించాల్సి ఉందని ఒకానొక సమయంలో హిందీ భాషను నేర్చుకోవడం అన్నది చట్ట విరుద్ధ చర్యగా భావించి, అటివారిపై గట్టి నిఘా ఉంచే వారని ఆయన ఈ సందర్భంలో జ్ఞాపకం చేసారు.

హిందీ సమస్య ప్రజలలో వైరుధ్య భావాన్ని కలుగచేయడం పట్ల ఆయన విచారాన్ని ప్రకటిస్తూ, దీనికి యితరులు కూడా కొంత వరకూ కారకులైనప్పటికీ హిందీ భాషా వాదులే యిట్టి పరిస్థితులు ఉత్పన్నం కావడానికి ఎక్కువ బాధ్యులని అన్నారు.

ఇటువంటి పరిస్థితులలో తమ కార్యక్రమాన్ని నిర్వహించడం హిందీఅధ్యాపకులకు కష్ట సాధ్యం అవుతున్నదని కనుక హిందీ కేవలం పాఠ్యాంశంకాదన్న భావన హిందీయేతర ప్రాంత ప్రజలలో కలిగించి, దానివల్ల వారికి అభిమానం కలిగేటట్లుగా చేయాల్సిన బాధ్యత హిందీ ఆధ్యాపకులపైన ఉన్నదని అన్నారు.

సైన్సింగ్ కళాశాల హిందీ విభాగపు ప్రధానాధికారి శ్రీమతి శైలబాల వందన సమర్పణం గావించారు.

అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంతో ఉత్సవం ముగిసింది.

లావోస్‌లో అమెరికా జోక్యం

కమ్యూనిస్ట్ ఆరోపణల ఖండన

లండన్ ఏప్రిల్ 24 (రాయటర్)

లావోస్‌లో అమెరికా జోక్యం కలగజేసుకున్నదన్న కమ్యూనిస్టు ఆరోపణలను బ్రిటను ఖండించినదని, గత రాత్రి ఇక్కడ విదేశాంగ కార్యాలయంలో చేపట్టిన చేసిన అధికారిక వివరణల వల్ల తెలిసింది.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హేమ్ గోపినుటే విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోల మధ్య ఈ నెల నందొమ్మిది నుండి నిన్నటి వరకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల పూర్తిపాఠాలు కార్యాలయాలలో ఈ విధంగా తెలియచేయటం జరిగింది.

1961-1962 సంవత్సరాలలో జరిగిన జెనీవా సమావేశపు సహాధ్యక్షుల హోదాలో వీరు ఈ పత్రాలలో పరస్పరం మార్చుకున్నారు లావోస్ తటస్థరాజ్యంగా స్వతంత్ర రాజ్యంగా ఉండేటట్టు ఆ సమావేశంలో నిర్ణయం జరిగింది.

షాంఘైకు ఆలీసాబ్రీ పయనం

టోక్యో ఏప్రిల్ 24 (ఎ.పి)

ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ ఆలీసాబ్రీ నేటి ఉదయం పెకింగ్ నుండి షాంఘైకు బయలుదేరి వెళ్ళారని అయనతోటి చైనా ప్రధాని చౌ ఎన్-లై కూడా ఉన్నారని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది

ఐక్య అరబ్ రిపబ్లిక్ పట్ల అధ్యక్షుడు శ్రీ నాసర్ పట్ల చైనాప్రజలు చూపుతున్న గాఢ స్నేహాన్ని తాము అభినందిస్తున్నామని శ్రీ సాబ్రీ అన్నట్లు ఈ సంస్థ తెలిపింది.

అత్యవసర పరిస్థితి కారణంగా ఆరోగ్య, విద్యారంగాల అభివృద్ధిని నిర్లక్ష్యంచేయరాదు: ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ఆరోగ్య, విద్యా రంగాలలో కృషి అత్యవసర పరిస్థితి కారణంగా దెబ్బతినరాదని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

పశ్చిమ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ కార్యాలయానికి లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరుపుతూ ఆయన పై విధంగా ఉద్ఘాటించారు.

అత్యవసర పరిస్థితి ఎలా ఉన్నా, దేశానికి అత్యంత అవసరమైన విద్యా, ఆరోగ్యరంగాలలో నిర్లక్ష్యం చేయడం తగదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు. తగినంత శీఘ్రగతిలో ఈ రంగాలలో సత్వరాభివృద్ధికి కృషి చేయడం అవసరమని ప్రధాని ఉద్బోధించారు దేశంలో ఏర్పడిన కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా విద్యా, ఆరోగ్య రంగాలలో కృషి కుంటుపడదని తాను ఆశిస్తున్నానికూడా ప్రధాని అన్నారు.

అంతకు ముందు కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ ముదలియార్, ప్రధానికి, తదితర అతిథులకు స్వాగతం చెబుతూ, అభివృద్ధి రక్షణ రంగాలలో ప్రాధాన్యతలను ఆరోగ్యం ప్రాథమిక అవసరమనే విషయాన్ని విస్మరించరాదని చెప్పారు.

పశ్చిమబెంగాల్ కౌన్సిల్ సభ్యుడు స్నేహాన్సు ఆచార్య అరెస్టు

కలకత్తా ఏప్రిల్ 24 (పి.టి ఐ.)

పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ స్నేహాన్సురాయ్ ఆచార్యను భారతరక్షణ నిబంధనలక్రింద నిన్న రాత్రి ఆయన స్వగృహంలో అరెస్టు చేశారు.

శ్రీ ఆచార్య గత ఎన్నికలలో కలకత్తా వాయవ్య నియోజకవర్గం నుండి లోక్ సభకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా కేంద్ర న్యాయ శాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్‌తో పోటీ చేశారు.

అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించిన వెంటనే శ్రీ ఆచార్య ఆయన సహచరులు కమ్యూనిస్టుపార్టీ సభ్యులనికి అరెస్టు చేశారు.

నల్గొండలో గ్రామ వలంటీర్ దళ పునశ్చరణ శిబిరం

నల్గొండ, ఏప్రిల్ 24 (ఎ.యస్.యస్.)

నల్గొండ జిల్లా గ్రామ వలంటీరుదళ పునశ్చరణ శిబిరానికి జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ సి. సుబ్బయ్య చౌదరి ప్రారంభోత్సవం చేసారు.

నల్గొండ పంచాయితీసమితి ఆధ్వర్యంక్రింద ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో, 60 మంది దళపతులకు గ్రామ అత్యవసర కమిటీల అధ్యక్షులకు గ్రామ వలంటీర్ దళం, డిపెన్సు లేదు బ్యాంకులు. ఆహారోత్పత్తి, గ్రామ రక్షణ, సామూహిక విద్యా నాలను గురించి శిక్షణలు యిచ్చారు.

శ్రీ సుబ్బయ్యచౌదరి అత్యవసర పరిస్థితినిగురించి వివరిస్తూ అధికోత్పత్తి సాధనకు గ్రామాభివృద్ధి పథకాలను రూపొందించాల్సిందని శిబిరంలో శిక్షణ పొందినవారికి ఉద్బోధించారు.

నాయకత్వంద్వారా డిపెన్సు లేదు బ్యాంకులనిర్మాణాత్మక కార్యక్రమం [illegible] అన్నారు.

రోజూతొడిగే దుస్తులు

సన్‌లైట్ వల్ల

ఎంత తెలుపో

ఎంత కాంతియో

సొగసుగాను, శుభ్రంగాను,
మరియు తెల్లగాను, కాంతిగాను, వుంటవి.
మీ బట్టలను వుతికే సన్‌లైట్
గుణం అదే! మీ బట్టలన్నిటినీ ఇంట్లో
సన్‌లైట్‌తో వుతకండి.

సన్‌లైట్ ఉత్తమ నురగనిచ్చే శుద్ధమైన సబ్బు

HLL 324-X52 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

ఇండియా, కెనడా సంబంధాలు దృఢతరం

కాగల అవకాశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

తొలిసారి పియర్సన్ 6 రోజుల వయస్సులో కెనడా ప్రధానమంత్రి కాబోతున్నారు. భారతదేశానికి తాను చేసిన బహుముఖ సేవను తలుచుకుంటూ ఆనందంతో స్మృతిపథంలో విహరించే వయస్సు అది. ఆయన బాల్యం ఈనాడు డీఫెన్‌బేకర్ వద్దనుంచి ప్రధానమంత్రి స్థానాన్ని స్వీకరించబోతున్న ఈ తరుణంలో ఆయన మొదట్లో తాను చేపట్టబోతున్న అంచనాలకి చివరికి తన జీవితంలో వచ్చిన పరిణామాలకి కారణమ్యాలను నెమరు వేసుకోకుండా ఉండలేదు. 1924వ సంవత్సరంలో ఆయన టొరంటో విశ్వవిద్యాలయంలో అభ్యసించుచూ చేపనప్పుడు తన జీవితం గడపాలని అనుకున్నారు బాలుగేళ్ళలో ఆయన బహుముఖ ప్రతిభ అందరికీ వ్యక్తమయింది. భవిష్యత్‌లో ఆయన ప్రభుత్వ ఉద్యోగంలో చేరవలసి వచ్చింది ఆనాటినించి మళ్ళీ తిరుగు మొగం పట్టలేదాయన. ఆ దరిమిలా పూర్తిగా రెండు దశాబ్దాలపాటు ఆయన రాజ్యరంగంలో ఒక దాని తరువాత మరొకటి బాధ్యతాయుతమైన పదవులు వహించి తన శక్తి సామర్థ్యాలు పెంచుకున్నారు. కామన్వెల్త్ సమితిలో కెనడా ప్రతినిధిగా ఉన్నారు అమెరికాలో కెనడా రాయబారిగా పని చేశారు. రంగూన్‌లో జరిగిన ఆర్థిక వ్యవహారాల మహాసభకి హాజరయారు ప్రపంచ ఆహార వ్యవహారాల సంస్థ నిర్వాహకుడు కృషి చేసిన యునైటెడ్ నేషన్స్ సంఘానికి కార్యదర్శిగా వహించారు. శాంతిరక్షకులకి సహాయం చేసేందుకై ఒక సంస్థను ఏర్పాటు చేయడంలో ఆయన చేసిన కృషి అందరిమన్ననలు అందుకున్న నలుగురు అంతర్జాతీయ రంగంలో ఇంతటి అనుభవం ఉండడంచేతనే 1948లో ఆయన ప్రభుత్వ ఉద్యోగంలోనించి విరమించుకోగానే విదేశాంగ మంత్రిగా తప్పించి ఈనాడు కెనడా విదేశాంగ మంత్రిగా ఆయనకు ఉత్తర అట్లాంటిక్ సంధి రాజ్యవ్యవస్థతో పన్నిహిత సంబంధం ఏర్పడింది. అయినప్పటికీ ఆయన వ్యక్తిగత విభిన్నాభిప్రాయాలకు అతీతమైన నిష్పాక్షిక పరిశీలనా దృష్టిని మాత్రం కోల్పోలేదు. అందుచేతనే అమెరికా ప్రభుత్వంలో కమ్యూనిస్టు ప్రాబల్యాన్ని నిర్మూలించాలని కంకణం కట్టుకున్న మెకార్థీ వారు వియర్సన్‌ను కమ్యూనిస్టుల సహచరుడుగా ఆరోపించారు. కెనడా విదేశాంగ మంత్రిగా ఆయన ప్రపంచ కార్యక్షేత్రపరిధులకు ముఖ్యంగా స్థూలంగా ఈ విషయంలో ఆయన చిత్తశుద్ధి. శ్రద్ధాసక్తులను గమనించే ఐక్యరాజ్యసమితిలో ఆయన యునైటెడ్ నేషన్స్ ప్రత్యేక సమావేశానికి అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. శాంతి స్థాపనకు విశిష్టమైన సేవచేసినవారికి ఇచ్చే నోబెల్ బహుమానం 1957 లో ఆయనకు లభించింది కొరియాలో యుద్ధవిరమణ సంధికు దర్శకుడంగా తోడ్పడినందుకూ ఈజిప్టులోని గాజాలో యునైటెడ్ నేషన్స్ బలాలను రూపొందించినందుకూ నోబెల్ బహుమానం చివ్వడంతోనే వియర్సన్‌కు నోబెల్ బహుమానం లభించింది

వివిధ విషయాలలో పాండిత్యమూ బహుళానుభవమే కాకుండా కెనడా నూతన ప్రధానిలో మరో విశేషం వ్యక్తిగతమైన ఆకర్షణ ఎలాటి వాటితోనైనా పరిచయం చేసుకోవడంలో ఆయనకుగల ప్రతిభ అప్రతిమానమని చెబుతారు వ్యాపారరంగంలో సహృదయుడాయన అధికారధర్మంగాని, ఆదర్శధర్మంగాని ప్రదర్శించవలసిన అగత్యం లేదాయనకు

ఇక కెనడాతో భారతదేశాలసంబంధ బాంధవ్యాలు ముఖ్యంగా గత 25 యేళ్ళలోనూ అంతర్వృద్ధిచెంది పటిష్ఠమై ఇవి రెండూ సజీవమైన మిత్రదేశాలుగా రూపొందినాయి కెనడానించి మనకు ఉదారంగా నిరంతరాయంగా సహాయం లభిస్తున్నమాట వాస్తవమే అయినా కేవలం అడ్డాపి సలతో ఈ స్నేహాన్ని కొలిచి చెప్పడం అసంగతమే అవుతుంది. భారతీయ స్వేచ్ఛాసామ్యతత్వం విలువలూ సాధి చడంలో ఉభయ దేశాలూ చేదోడు వాదోడుగా పాటుపడుతూ వచ్చాయి జాతి విచక్షణా విధానాన్నిగాని మన విధానాన్నిగాని ఇతరుల రాజకీయ స్వేచ్ఛకు భంగకరంగా వ్యవహరించే స్వరూపాలు జరగనుగాని ఎదుర్కొనడంలో అటు యునైటెడ్ నేషన్స్‌లోగాని మరే సమావేశాలలోగాని భారతదేశాన్ని అండ చేసుకొని అండగా నిలువగలిగింది కెనడాయే ఇదో చైనా వ్యవహారాలు పరిష్కరించేందుకు ఏర్పాటైన అంతర్జాతీయ సంఘంలో కెనడా భారతదేశానికి ప్రాధాన్యత నివ్వడం కేవలం అదృష్టమేమీ కాదు ఆ సంఘటన ఈ స్నేహపూర్వక సంబంధాలకు ప్రతిబింబమే చెప్పుచున్నది గత అక్టోబరు నెలలో భారతదేశానికి చైనా జరిపిన దురాక్రమణ విషయంలో కెనడా మన్నూరాయావంతో సానుభూతితో నిజమైన ఆప్తమిత్రుడుగా వ్యవహరించింది ఈ విధంగా సమిష్టి అభయసాధనలో మిత్రదేశాలుగా స్థిరపడినట్టివచ్చిన భారత, కెనడా దేశాల మధ్య స్నేహ సద్భావాలు, కెనడా ప్రజల పరిణామశీల భాగస్వామి కావడంతో మంత్రి పదవిమయాయి 1911-42వ సంవత్సరాలదాకా ఒక్క భారతదేశమే ఈ పరిణామశీల మేరకు కెనడానించి 180 కోటి రూపాయల వరకూ సహాయం పొందగలిగింది అనేక పాఠశాలకు భారీ యంత్రాలు సప్లయి చేయడమే కాకుండా సాంకేతిక సహాయం కూడా చేసి వచ్చింది ఎకుండా, మయూరాక్షి ఉధృతి డామల నిర్మాణంలో న్యూక్లియర్ అణుశక్తి ఉత్పాదక యంత్రాల నెలకొల్పడంలోనూ కెనడా చేసిన సహాయం చెప్పుకోదగ్గది అంతే కాకుండా రోడు రైలు రవాణాసౌకర్యాలు వృద్ధి చేయడంలోనూ పరిశ్రమలకి కావలసిన విద్యుద్యంత్రాలు నెలకొల్పడంలోనూ, గోధుమలూ ఎరువులూ, వార్తా పత్రికల కాగితమూ కొన్ని ముఖ్యమైన ఖనిజాలూ వీటన్నిటికంటేనూ విదేశీద్రవ్యపు ఇబ్బందులు ఎదుర్కొనేందుకు గాను దాదాపు 10 కోట్ల రూపాయలు విలువగల చాలర్లన సహాయం చేసింది ఉభయదేశాల మధ్య ఈ విధంగా స్నేహవృద్ధి చెందుతూ వచ్చిన విషయం సద్భావాలూ, సహకారమూ సెయర్సన్ హయాములో మరింత వర్ధిల్లగల దనడంలో ఏలాటి సందేహమూ లేదు.

బ్రిటన్ నుండి 10 కోట్లు

పౌనుల మందుల ఎగుమతి

లండన్ ఏప్రిల్ 24

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ అనే బ్రిటిష్ సంస్థ 1958 లో సా 10 08,000 0 రు చేసే మందులను ఇతర దేశాలకు దిగుమతి చేసినది ఇంత ఎక్కువగా ఇదివరకెన్నడూ ఈ సంస్థ మందులు ఎగుమతి కాలేదు విదేశాలలోని ఈ సంస్థశాఖలు 1962 లో సా 27 16 00,000లో చేసే మందులను అమ్మినవి. బెరిలైకా, పాస్టిగ్, రంగులూ, అమ్మోనియా పల్వేట్ వంటి వాటిని ఇండియా, ఆస్ట్రేలియా ఎక్కువగా కొనినందున కామన్‌వెల్త్ దేశాలలో యీ సంస్థ సంకలు మొదటి సారిగా చాలాఎక్కువగా అమ్మకమైనవి.

లావోస్, చైనా ఆరోపణలు నిరాధారం

బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధివివరణ

లండన్ ఏప్రిల్ 24

ఉత్తర వియత్నామ్ కమ్యూనిస్టుల అమాయిత్యాలను కప్పి పుచ్చడానికే లావోస్‌లో అమెరికా "సామ్రాజ్యవాదం - జోక్యం" అనే ఆరోపణలు చేస్తున్నది చైనా ఈ ఆరోపణలు నిజం అని నమ్మదగ దాన్ లు లేవు అని బ్రిటన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు

లావోస్‌లో ఇట్టి స్థితి ఏర్పడితే నివారించే ఏర్పాటు జెనీవా ఒప్పందంలో ఉన్నవి. కానీ వాటిని అమలు జరగనివ్వడం లేదన్నదే ప్రధాన సమస్య

ఆయా ఏర్పాటు పక్రమంగా అమలు జరగేట్టు చేయడమే జెనీవా సమావేశానికి అధ్యక్షత వహించిన దేశాలలో ఒకటిగా బ్రిటిష్ కర్తవ్యము లావోస్ ప్రధాన మంత్రి అండగా ఉంటున్న ఒప్పందానికి కాంక్షలైన తటస్థులకీ కమ్యూనిస్టులు పదే పదే దాడి చేయడం అడ్డుకోవలసిన విద్యుద్యంత్రాలు నెలకొల్పడంలోనూ, గోధుమలూ ఎరువులూ, వార్తా పత్రికల కాగితమూ కొన్ని ముఖ్యమైన ఖనిజాలూ వీటన్నిటికంటేనూ విదేశీద్రవ్యపు ఇబ్బందులు ఎదుర్కొనేందుకు గాను దాదాపు 10 కోట్ల రూపాయలు విలువగల చాలర్లన సహాయం చేసింది ఉభయదేశాల మధ్య ఈ విధంగా స్నేహవృద్ధి చెందుతూ వచ్చిన విషయం సద్భావాలూ, సహకారమూ సెయర్సన్ హయాములో మరింత వర్ధిల్లగల దనడంలో ఏలాటి సందేహమూ లేదు.

జమెషెడ్‌పూర్‌లో ప్రయోగాలకు బ్రిటన్ నుంచి యంత్రము

జెమెషెడ్‌పూర్, ఏప్రిల్ 24

ఉక్కు ఉత్పత్తికి సంబంధించిన ప్రయోగాలు చేయడానికి ఉపయోగపడే ఒక యంత్రమును బ్రిటన్ నుంచి జెమెషెడ్‌పూర్‌లోని నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీకి తెప్పించనున్నారు, సైమన్ ఇంజనీరింగు లిమిటెడ్‌లో భాగమైన హంటింగ్టన్ హోర్న్ కమిటెడ్‌వారు తయారు చేయనున్నది ఈ యంత్రములను ఈ సంస్థ ఇట్టి యంత్రములను ఇదివరకు భారతదేశానికి సప్లయ్ చేసి ఉండినది.

నగరంలో లఘుపరిశ్రమల సహకార సంఘం స్థాపనకు కృషి

హైదరాబాద్ ఏప్రిల్ 24

(ఎ యస్ ఎస్) లఘు పరిశ్రమలకు ముడి పదార్థాల సరఫరా, ఋణసౌకర్యాలు యంత్రాల కొనుగోలు మార్కెట్ సౌకర్యాలు కలిగించే విషయంలో యజమానులకు తోడ్పడే మిత్రం పారిశ్రామిక సహకార సంఘం నెలకొల్పడానికై జంటనగరాలలోని లఘు పరిశ్రమల యజమానుల సమావేశం ఈనెల 23 వ తేదీ ఉదయం 9 గంటలకు రామకోటి ప్రాంతంలో 8-5-48-1 నెంబరు గృహంలో జరుగుతుంది శ్రీ బొజ్జా సంధింపులుపనూ వేళాకి అధ్యక్షత వహిస్తారు.

బౌద్ధవృక్షం మొక్క బహూకరణ

థాయ్ ప్రజలకు భారత రాయబారి సమర్పణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

థాయ్‌లాండ్‌లోని భారత దేశపు రాయబారి శ్రీ ఎస్ ఎస్ గిల్ కోయట్ జిల్లా ప్రజలకు "మహా బోధి వృక్షం" మొక్క నొకదాన్ని బహూకరించారు ఈ బహూకరణ వేడుక ఏప్రిల్ 20 న బాంకాక్ నగరంలో జరిగింది

థాయ్‌లాండ్ విమానదళానికి చెందిన ఏర్ ఛీఫ్ మార్షల్ బూకాఛోఛాధరు బెల్సా ఈ మొక్కను స్వీకరించారు బౌద్ధమత గురువులు బ్రాహ్మణ గురువులు అనుదర్శనంలో మంత్రోచ్చారణ చేశారు భారత దేశపు రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ప్రధానమంత్రి థాయ్‌లాండ్ ప్రధాన మంత్రి పంపిన సందేశాలను అక్కడ చదివారు.

గురుతెలియనివిమానంచే భారత గగనసీమ అతిక్రమణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (పి టి ఐ)

గతనెల 1వ తేదీన గుర్తుతెలియని విమానంఒకటి నైరాజ్యపు నుండి వచ్చి భారత గగనసీమను అతిక్రమించినదని జమ్మూకాశ్మీర్ నేడు రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి ఆర్ చవాన్ సమాధానమిచ్చారు ఈ అతిక్రమణ లోహితీ డివిజను లో జరిగింది ఈశాన్యదిశ నుండి నైరుతి దిశకు వెళ్ళిన ఈ జెట్ విమానం భారత గగనతలంలో 8 మైళ్ళు దూరుకు వచ్చినదని ఆయన అన్నారు.

లావోస్‌లో యుద్ధ విరమణకు అమెరికా సూచన

పథేట్ లావో బలాలు పూర్వపు స్థానాలకు తిరిగి వెళ్ళాలని వివరణ

వాషింగ్టన్ ఏప్రిల్ 24 (ఎ యస్ పి)

లావోస్‌లో ఒకవేళ యుద్ధ విరమణ అటూ జరిగితే అది మృదువుగా అనులు జరగాలనే కమ్యూనిస్టు అనుకూలుడు పాథెట్ లావో సైన్యాలు ఇటీవల పోరాట ప్రారంభమైన పదేశాలనుండి ఇంతకు పూర్వం తమ అధీనంలో ఉన్న ప్రాంతాలకు తరలి వెళ్ళాలన్న మాటలను ఒప్పుదలలో విధి చాలని అమెరికా భావిస్తున్నదని విదేశాంగ ప్రతినిధి ఒకరు నన్నిక్కడ అన్నారు

అప్పుడు లావోస్ తటస్థ వర్గాలనైనకుడ పథేట్ లావో బలాలు భాగీకరించిన ప్రాంతాలకు అక్రమించుకోవాలని ఆ ప్రతినిధి అన్నారు

ప్రస్తుతం తాము ఉన్న స్థానాలనుండి కదలకూడదని పాథెట్ లావో నిర్ణయం చేసుకుంటే అమెరికా ఏ విధంగా ఉండగలదన్న విషయంపై ఆయన వ్యాఖ్య చేయడానికి నిరాకరించారు అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ అవెరెల్ హారిమన్ పారిస్‌లో సమావేశాలను ముగించి ప్రస్తుత ఈ విషయంపై ఆయన లండన్‌లో బ్రిటిష్ ప్రభుత్వ అధికారులతో చర్చిస్తున్నారని ఆయన మాస్కోకు కూడా వెళ్ళే అవకాశం ఉందని ఆ ప్రతినిధి అన్నారు

పొదుపు పథకంలో కొత్త మినహాయింపులకు మొగ్గు నిరాకరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 23 (పి టి ఐ)

నిర్బంధ పొదుపు పథకంలో కొన్ని మినహాయింపులు చేయాలనే సూచనని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్ సభలో తిరస్కరించారు

దేశంలో ఇతోధికంగా పొదుపు చేయడానికి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగినదని ఆయన అన్నారు

ఇండియా వంటి పెద్దదేశంలో బీద వర్గాలపై భారం మోపక తప్పదని ఆయన అన్నారు

నిర్బంధ పొదుపుపథకం బిల్లు పరిశీలనకై ప్రతిపాదించిన తీర్మానం పై ప్రసంగిస్తూ ఆయనపై విధంగా అన్నారు గ్రామీణ ప్రాంతాలలోని పేద వర్గాలవారి మినహాయింపు సౌకర్యం కల్పించాలని నేనుకూడా కోరుకుంటాను సభ్యులు అర్థం చేసుకోగలరు.

ఈ బిల్లుపై క్లాజువారి పరిశీలన రేపు జరుగుతుంది

ఉమ్మడి మార్కెట్ నుండి బ్రిటన్‌ను వేరుచేయడం నష్టం

ఆర్థిక సంఘానికి నివేదిక

లండన్, ఏప్రిల్ 24

"ఐరోపా ఆర్థిక సంఘంలో బ్రిటన్ చేరే అవకాశాన్ని జారవిడవడంతో పెద్ద అవకాశాలను కోల్పోయినట్టయినది" అని ఐరోపా మండలి శాసనాలకు ఆర్థిక సంఘానికి సమర్పించిన నివేదికలో నెదర్లాండ్స్ ప్రతినిధి పెటేర్ కాంద్రిక్ వాస్ తెలియజేశారు 16 రాజ్యాలకు సభ్యత్వం గల ఈ సంఘం మొదటి సారిగా సైప్రస్‌లోని నికోసియాలో సమావేశమైన సందర్భంలో జారీ అయినది. ఈ నివేదిక ఐరోపా విభజిని విస్తృతం చేయలేకపోతే ఐరోపా రాజ్యాలకు మాత్రమేకాక ఆఫ్రికా ఆసియా ఉత్తర అమెరికాలకు కూడా విభజనవల్ల కలుగవలసిన ప్రయోజనాలు కలుగకుండా పోతవని వివరించారు నివేదికలో.

విజ్‌డన్ క్రికెటర్స్ ఆల్మనాక్ 100వ సంచిక

లండన్, ఏప్రిల్ 24

విజ్‌డన్ క్రికెటర్స్ ఆల్మనాక్ 100వ సంచిక వెలువడినది. జూన్ విజ్‌డన్ 1814 లో మొదట ప్రచురించాడు ఈ ఆల్మనాక్‌ను ఈ నూతన సంచికలో నెవిల్ కార్డస్ వ్యాసమూ, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి సర్ రాబర్ట్ మెంజీస్ వ్రాసిన వ్యాసమూ ఉన్నది

1548 నుంచి 1559 వరకూ క్రికెట్ ఆటలో జాన్ విజ్‌డన్ ప్రముఖ క్రీడాకారుడు. 12 సీజన్లలో 2,707 వికెట్లు సంపాదించినాడు. 1851 లో 455 వికెట్లు సంపాదించాడు

ఛార్లెస్ పార్కర్ నెలకొల్పిన క్రికెట్ రికార్డింగ్ పద్ధతిని 1857 నుంచీ ఈ సంచిక సంపాదకత్వం నెరపుతున్నది.

ప్రసిద్ధ యువకవి శ్రీ సిరిప్రగడ భార్గవరావు కాలధర్మం

నల్లగొండ ఏప్రిల్ 24

తెలంగాణాలో ప్రసిద్ధ యువకవి సాహితీ మేఖలా సభ్యుడు శ్రీ సిరిప్రగడ భార్గవరావుగారు 19 వ తేదీ ఉదయము 8 గంటలకు నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ హఠాత్తుగా పరమపదించిరి వారి వయస్సు 39 సంవత్సరములు. ఈయనకు యిద్దరు పుత్రులు, ఒక పుత్రిక కలరు

హిందీతోపాటు ఇంగ్లీషు కొనసాగింపు

అధికారభాష బిల్లులో ప్రధాని హామీని పొందుపరచినటు శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (పి టి ఐ)

హిందీయేతర రాష్ట్రాలవారి ప్రధాని నెహ్రూ ఇచ్చిన హామీ బిల్లులోని మూడు భాషగు క్లాజులలోనే మౌఖికంగా పొందుపరచడం జరిగినదని పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశంలో ప్రకటించారు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తెలిపారు

అధికార భాషల బిల్లు పార్టీ సర్వసభ్య సమావేశంకూడా రోజుల నుండి చర్చకు వస్తున్న చర్చ నేడు ముగిసింది

ఈ బిల్లు ముసాయిదాలో మార్పులు చేసినట్టు తరువాత వచ్చిన ఆరోపణలను శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఖండించారు ఆరు నెలల క్రితం యీ ముసాయిదాలో కాపీట్టి మార్పులూ చేయలేదని ఆయన చెప్పారు.

హిందీతో పాటు ఇంగ్లీషు అమలులో ఉంటుందని హిందీ మాట్లాడని ప్రాంతాలవారు తమ అభిప్రాయాన్ని మార్చుకొనేవరకూ ఈ పరిస్థితి కొనసాగుతుందని ప్రధాని నెహ్రూ ఇచ్చిన హామీ బిల్లులోని మూడు భాషగు క్లాజులలో పొందుపరచినటు ఆయన వివరించారు

ఈ ముసాయిదా బిల్లును ఇంతకు పూర్వమే పార్టీ కార్యవర్గం ఆమోదించింది.

హిందీ మాటాడని ప్రాంతాల వారి భీతిని పోగొట్టేందుకు మిత్రత్వం కొంతమందికి భయాలు కొన్ని మార్పులు సూచించినప్పటికీ పెట్టి చర్చలో ప్రవేశించిన వారెల్లరూ బిల్లుకు సమర్థించారు

నేరాల దర్యాప్తులో శాస్త్ర విజ్ఞానం ఉపయోగం

లండన్ సమావేశాలలో పరిశీలన

లండన్ ఏప్రిల్ 4

నేరాల దర్యాప్తులో సైన్సు వైద్యశాస్త్రం, వివిధంగా ఉపయోగపడుతవి అనే అంశమును లండన్‌లో ఏప్రిల్ 16వ ప్రారంభమై సమావేశంలో పరిశీలనలు జరుగుతున్నవి. 80 దేశాలకు చెందిన 500 మంది శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. నేరపరిశోధన, వైద్యశాస్త్రము తత్సంబంధ అంశములలో ఇది మూడవ అంతర్జాతీయ సమావేశం.

16వ తేదీ సమావేశాలలో అధ్యక్షత ఎ.బి. లాలచౌధురి ప్రసంగించారు. 20వ తేదీ సమావేశానికి డాక్టర్ ఎ ఆర్. అయ్యంగార్ అధ్యక్షుడు

22వ తేదీ సమావేశంలో శ్రీ హెచ్. ఎస్. మహాత్ ఎ ఆర్. నటరాజన్ ప్రత్యేక వ్యాసాలు చదువుతారు. మొత్తం 200 ప్రత్యేక వ్యాసాల పరిశీలన జరుగుతుంది.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, ఏప్రిల్ 24

ముఖ్యమంత్రి డాక్టర్ యస్. సంజీవ రెడ్డి మే 2వ తేదీన ఉదయం 10 గంటలకు హైదరాబాదు నుంచి మద్రాసుకు విమానంలో బయలుదేరి వెళ్తారు మరుసటి దినం రాజమండ్రి రాయవరంలకు వెళతారు మే 4వ తేదీన విజయవాడ వచ్చి, మచ్చాసు మీదుగా మే 5వ తేదీన హైదరాబాదుకు తిరిగి వస్తారు.

వ్యవసాయశాఖామంత్రి డా. యం. చెన్నారెడ్డి ఏలూరులో జిల్లాపరిషత్‌కు చెందిన అదనపు బ్లాకు భవనాలను తెరవడానికి ఏప్రిల్ 28వ తేదీ సాయంత్రం నాలుగున్నర గంటలకు బయలుదేరుతున్నారు పెద్దపాడులో పశుశిక్షణాలయానికి శంకుస్థాపన చేయడానికి అక్కడికి వెళతారు. ఆయన తణుకు, కాళ్లకూరిలను కూడా సందర్శిస్తారు ఏప్రిల్ 25వ తేదీన ఆదివారంలో రక్షిత నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేస్తారు నిడదవోలును దర్శించి తరువాత ఏప్రిల్ 26వ తేదీన హైదరాబాదుకు తిరిగి వస్తారు.

పశుసంవర్ధకశాఖామంత్రి అదేరోజు రాత్రి కర్నూలుకు బయలుదేరి ఎమ్మిగనూరుకు వెళతారు ఏప్రిల్ 28వ తేదీన కడప, పెద్దనీడు పిరబల్లి రాయచోటి లను దర్శిస్తారు ఏప్రిల్ 29వ తేదీ నీలకంఠరావుపేట ప్రొద్దుటూరు, చిన్న పెద్దపల్లి ఊళ్ళను దర్శించి కర్నూలు మీదుగా ఏప్రిల్ 30వ తేదీ ఉదయం హైదరాబాదుకు తిరిగి వస్తారు.

బెల్జియంలో అంతర్జాతీయ ఫిడేల్ వాద్యపోటీలు

బ్రిస్సెల్స్ ఏప్రిల్ 24 (ఏ పి.)

బెల్జియంలో మే నెల 2 నుండి 25వ తేదీవరకూ జరుగనున్న "క్వీన్ ఎలిజెబెత్ అంతర్జాతీయ వయోలిన్ పోటీలలో" 17 రాజ్యాలనుండి 34 మంది యువ వయోలినిస్టులు పాల్గొనగలరని, పోటీ నిర్వాహకులు నిన్న ప్రకటించారు.

అమెరికా[7], రష్యా[6], బెల్జియం[4] ఫ్రాన్సు[3] అర్జెంటైనా ఆస్ట్రేలియా, క్యూబా ఇజ్రాయేల్ ఇటలీ, మెక్సికో, నార్వే ఫిలిప్పైన్స్, రుమేనియా, స్పెయిన్, పిరియా, బ్రిటన్ల నుండి ఒక్కొక్కరు ఈ పోటీలో పాల్గొంటారు.

పోటీలో గెలుపొందినవారికి ప్రథమ బహుమతి 3 వేల డాలర్లతోనవో మొత్తం 12 వేల డాలర్లను బహుమతులు క్రింద యిస్తారు.

జెనీవా ఒప్పందాన్ని పూర్తిగా పాటించాలి

లావోస్ సమస్యపై చర్చలలో బ్రిటన్ అమెరికా అంగీకారం

లండన్ ఏప్రిల్ 24 (రాయిటర్)

లావోస్‌పై 1962 లో జరిగిన జెనీవా ఒప్పంద సూత్రాలను అమల పరచాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని అమెరికా బ్రిటన్ల మధ్య మంత్రుల స్థాయిలో నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో పూర్తిగా అంగీకరించారని బ్రిటిష్ అధికారులు నిన్న ఇక్కడ తెలిపారు.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి తీర్పు హామీ అమెరికా విదేశాంగ శాఖ ఉపమంత్రి అవ్ రెల్ హారిమన్‌ల మధ్య జరిగిన సమావేశంలో లావోస్‌లో స్వతంత్ర ప్రతిపత్తిగల తటస్థ జాతీయ ప్రభుత్వం కొనసాగడం చాలా అవసరమని వీరు అంగీకరించారు.

శానిటరీ ఇన్స్పెక్టర్ల సర్టిఫికెటు పరీక్ష

హైదరాబాద్ ఏప్రిల్ 24

1963 జూన్-జూలైలో జరిగే శానిటరీ ఇన్స్పెక్టర్ల సర్టిఫికెట్ (ప్రాథమిక పరీక్ష (2వ భాగం) సైనిటేబిల్ డ్రింక్ పోర్కొ నవలిండి

సోమవారం 24వ తేదీ ఉదయం 10 గంటలమండి శానిటేషన్, హైజీన్ మధ్యాన్నం 1 గంట వరకు మంగళవారం 25వ తేదీ మధ్యాహ్నం ఉదయం 10 నుంచి 1 గంట వరకు ప్రివెంటివ్ మెడిసిన్ బాక్టీరియాలజీతో సహా ప్రథమచికిత్స

బుధవారం 26వ తేదీ ప్రజారోగ్య పరిపాలన ముఖ్య గణాంకములతో సహా, మౌఖిక ప్రాక్టికల్ పరీక్షకు సంబంధించిన సైంటేబిల్ ఈ లోపలనే ప్రకటించబడుతుంది అన్ని పబ్లిక్షులలో వ్రాత మౌఖిక పరీక్షలు హైదరాబాదులో ఉస్మానియా వైద్యకళాశాలలోను, విశాఖపట్నంలో ఆంధ్ర వైద్యకళాశాలలోను గుంటూరు లో గుంటూరు వైద్యకళాశాలలోను జరుగుతాయి. పరీక్షలు జరగడానికి మూడు రోజులముందు వైద్యకళాశాలలోని సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ శాఖ నోటీసు బోర్డుపైన అభ్యర్థుల రిజిస్టరు నెంబర్లు చేయబడుతాయి.

ఆంధ్ర పూర్వప్రాంతంలో పరీక్షకు కూర్చునే అభ్యర్థులకు పూర్తి పరీక్షకు రు. 80-లు కానీ లేదా వారు కూర్చొన్న దలచిన ప్రతి పబ్లిక్షుకూ రు. 10-లు ఫీజు చెల్లించాలి.

తెలంగాణా ప్రాంతంలో పరీక్షకు కూర్చొను అభ్యర్థులు పూర్తి పరీక్షకు గాని లేక వారు కూర్చొనదలచిన ఒక పబ్లిక్షుకుగానీ రు 5-55 ల ఫీజు చెల్లించాలి. ఒకసారి చెల్లించిన పరీక్ష ఫీజు ఏ సందర్భములో కూడా తిరిగి ఇవ్వబడదు గాని లేక వచ్చేపరీక్షకు జమకట్టకోవడం గాని జరగదని అభ్యర్థులకు తెలియ జేయడమవుతున్నది.

పరీక్ష ఫీజును ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ట్రెజరీలలో దేనిలోనైనా, XXVII మెడికల్ కెమిస్టులేనియన్ పద్దుక్రింద జమకట్టాలి అరవీరుగు పరీక్షకు హాజరవడానికి పెట్టుకునే దరఖాస్తులతో జతపరచి పంపాలి. అభ్యర్థులు తాము హాజరు కాదలచుకున్న కేంద్రానికి అంటే హైదరాబాదులో ఉస్మానియా వైద్యకళాశాల విశాఖపట్నంలో ఆంధ్ర వైద్యకళాశాల గుంటూరులో వైద్యకళాశాల ప్రిన్సిపాలుకు 1963 మే 25వ తేదీ లోపుగా ఈ దరఖాస్తులను పంపాలి. ఆతరువాత వచ్చే దరఖాస్తులు తిరస్కరించ బడుతాయి.

బ్రిటన్‌లో శాశ్వత నివాసానికి సోవియట్ కళాకారునికి అనుమతి

లండన్ ఏప్రిల్ 24

బ్రిటన్‌లో నివాసం ఉండడానికి రష్యన్ పియానో వాయిద్య కళాకారుడు వ్లాడిమిర్ ఆష్కనేజీ, భార్యకూడా బ్రిటిష్ దేశీయ వ్యవహారాల శాఖ అనుమతి ఇచ్చినట్టు ప్రకటించినది మాస్కోలో కిందటి మేలో జరిగిన అంతర్జాతీయ పోటీలలో బ్రిటిష్ కళాకారుడు జాన్ ఆగ్డన్ తోకలిసి విజేతగా నిలిచి బహుమతిని గెలుచుకున్నాడు అష్ కెనజీ 1959 లో వార్సాలోనూ మరుసటి సంవత్సరం బ్రస్సెల్స్‌లోనూ బహుమతులను గెలుచుకున్నాడు.

లండన్ ఆల్బర్ట్ హాల్ లో రాయల్ ఫెస్టివల్ హాల్ లోనూ పాల్గొనేలా చేయడానికి మార్చి 8 న బ్రిటన్‌కు వచ్చాడు ఈ రష్యన్ కళాకారుడు.

బ్రిటన్‌లో కొత్తరకం పాఠశాల ఏర్పాటు

లండన్ ఏప్రిల్ 24

దాదాపు 2,500 మంది విద్యార్థులకు ఉపయోగపడే కొత్తరకం పాఠశాలను కౌంటీ డర్హామ్-బిలింగామ్‌లో బ్రిటిష్ విద్యామంత్రి సర్ ఎడ్వర్డ్ బౌలర్ ప్రారంభోత్సవం చేశారు.

రెండవ ప్రపంచయుద్ధం తరువాత ఇంగ్లండ్ చేత్వలలో కొత్తగా కట్టిన 6,000 పాఠశాలలు ఏర్పాటైనవి గ్రామర్ స్కూల్, సాంకేతిక పాఠశాల సెకండరీ మోడరన్ స్కూల్ అనే మూడు ఒకే ఆవరణలో ఏర్పాటు అయినవి. ఈ కొత్త పాఠశాలలు పదిహేను సంవత్సరాల మధ్యవయస్సు విద్యార్థులు ఇందు విద్యార్థులు.

ఇంగ్లండ్ చేత్వలలో మరిన్ని పాఠశాలలను ఏర్పాటు చేయడం త్వరలో పూర్తిఅవుతుందని సర్ ఎడ్వర్డ్.

షామీర్ పేట ప్రాంతం తుపాకీకాల్పులఅభ్యాసం

హైదరాబాద్, ఏప్రిల్ 24

హైదరాబాదుజిల్లా, మేడ్చల్ తాలూకాలోని షామీర్ పేట రేంజ్ భారత సైనిక దళం 1938 ఏప్రిల్ 1 తేదీ ఉదయం 8 గంటలకు తుపాకీకాల్పుల అభ్యాసం చేస్తుంది. ఈ గ్రామాలు ఖాళీ చేయాల్సి వుంటుంది ఇంకా ధృవ పరచబడలేదు.

కాల్పులు జరిగే వేళల్లో ప్రమాదపు ప్రాంతంలోకి మనుష్యులుకానీ, పశువులుకానీ, ప్రవేశించకూడదు రేంజికి సైనికాధికారులు ఉపయోగించుకునే పరికరాలు మున్నగు వాటిని ఎవ్వరూ కూడా తాకకూడదు ప్రేలకుండా వున్న మెల్సు కనిపించినట్లయితే వాటి లోకి పోరాదు వాటిని తాకరాదు కూడా. ఆ విషయాన్ని వెంటనే గ్రామాధికారులకు తెలియ పరచేటట్లయితే వారు సంబంధించిన పోలీసు స్టేషనుకు ఈ సమాచారం అందజేస్తారు ప్రేలని గుండ్లు చాలా ప్రమాదకరమైనవి. వాటిని స్వహస్తం చేతితో పట్టుకున్నా అవి ప్రేలి ప్రాణానికి

మూడవ జట్టుగా మరి 146 మంది భారత యుద్ధ ఖైదీల విడుదల

న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (పి.టి.ఐ.)

146 మంది గల భారతయుద్ధ ఖైదీల తృతీయజట్టును చిటుటుకు ఉత్తరదిశలో గల బాటిటుంగ్ వద్ద భారత రెడ్‌క్రాస్ ప్రతినిధులకు వేటి ఉదయం అప్పగించినట్టు ఇక్కడకు సమాచారం అందినది.

ఈ జట్టులో ముగ్గురు అధికారులు నలుగురు జూనియర్ కమిషన్ అధికారులూ, 189 మంది ఇతర హోదాల వారు ఉన్నారు.

శ్రీ హెచ్. ఎస్. పండిట్ నాయకత్వాన గల భారత రెడ్‌క్రాస్ ప్రతినిధి వర్గానికి యుద్ధఖైదీలను అప్పగిస్తున్న సందర్భంలో కంబోడియన్లు చేసినట్టు చూసిన వారు అన్నారు.

మక్ మహాన్ రేఖను దాటి భారత భూభాగంలో ప్రవేశించగానే యుద్ధ ఖైదీల వదనాలలో సంతోషం వెల్లివిరిసినట్టు వారు తెలిపారు.

వేహాలోని హోటల్ దివిజనులో ఈ బాటిటుంగ్ ఉన్నది

టిబెట్ చేత దాస్యం చేయించడానికి చైనా ఎత్తుగడలు

రంగూన్ దినపత్రిక తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ ఏప్రిల్ 24

రంగూన్ నుంచి వెలువడే "ది డైలీ నేషన్" అనే పత్రిక తన సంపాదకీయంలో టిబెట్టును దాసోహం. అని పించడానికి చైనా అనుసరించిన ధర్మాధర్మ విచక్షణలేని పద్ధతులను తీవ్రంగా విమర్శించింది.

ఆ పత్రిక ఇలా వ్రాసింది:—

ఇండియా నేపాల్, భూటాను సిక్కింలలో అక్కడా అక్కడా తలదాచుకొంటున్న కొన్ని వేలమంది టిబెట్ శరాణార్థులకు ఇటీవల ఒకసారి తమదేశం చైనా దాస్యం క్రిందకు వెళ్ళిన దుర్దశాన్ని స్మరిస్తూ విచారం వ్యక్తంచేశారు. తమదేశం చైనాకు పాదాక్రాంతమై దాస్యంచెయ్యకుండా నివారించడానికి తమదేశస్థులు ధైర్యంగా జరిపిన ప్రతిఘటనలన్నీ విఫలమైపోయిన సందర్భం గురుకు తెచ్చినప్పుడు వారికంతవిచారం కలిగింది. వాటికు సంవత్సరాలక్రితం టిబెట్ లోపల చైనీయులు నిరంకుశ పద్ధతులవల్ల అసంతృప్తి చెందిన టిబెట్ ప్రజలు తిరుగుబాటు చేయగా వారి స్వాతంత్ర్యోద్యమాన్ని అణచివేయబడింది. చైనీస్ టిబెట్ ప్రజలమీద పెక్కు అమానవీయాలు చేసినదని టిబెట్‌కు స్వపరిపాలనాధికారం తుడిచిపెట్టుకుపోయింది ఇది ఇలా ఉండగా మరోవంక చైనావారు టిబెట్ ప్రజల మత వ్యవస్థను నాశనంచేయడం ప్రారంభించారు. టిబెట్ ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాన్ని అణచివేయడంలో కలిగిన విజయంమూలంగా చైనావారికి మరింత ఉత్సాహంకలిగింది. తమ పూర్వ పద్ధతిని మార్చుకొని టిబెట్టును వెంటనే ఒక కమ్యూనిస్టుదేశంగా మార్చివేయడానికి పూనుకొన్నారు చైనావారు స్వాతంత్ర్యం సాధించిన్నామని ఆశించినందుకు టిబెట్ ప్రజలకు దక్కిన ఫలితం ఇది.

భారతదేశంలో తలదాచుకొంటున్న దలైలామా టిబెట్ భవిష్యత్తుమీద గురించి తమఅభిప్రాయం స్పష్టీకరించారు ప్రస్తుతానికి టిబెట్‌లో భయంకరమైన, క్రూరమైన పరిపాలనసాగుతున్నప్పటికీ అక్కడ స్వాతంత్ర్యోద్యమం కొనసాగుతుందని దుర్మార్గం ఎల్లకాలం రాజ్యమేలలేదనీ కాలగతిలో విశ్వసిస్తున్నానని ఒకబాటికి గానూ స్వాతంత్ర్యోద్యమం ఫలించి అరాగరిక. దుష్ప్రవాహాన అంతమొందింపబడుతుందనీ అన్నారు.

"టిబెట్‌లో చైనా ప్రవేశపెట్టిన సంస్కరణలను గురించి ప్రస్తావిస్తూ ఈపత్రిక "వీటిమూలంగా ప్రస్తుతం టిబెట్ ప్రజలకు తమ స్వాతంత్ర్యం పోయిందని ప్రజలను బందులదొడ్లోనికి తోలినట్టుగా కమ్యూన్లలోకి తోలుతున్నారు కుటుంబవ్యవస్థ విచ్ఛిన్నం అయ్యింది" అని వ్రాసింది.

ఉత్తమ ఆటగానికి ఇంటర్ సర్వీసెస్ ట్రోఫీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 24

విమానదళసిబ్బంది సర్వోత్తమ సర్మార్షల్ ఎ.ఎం. ఇంజనీర్. సర్వీసెస్ క్రీడల కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు మేజర్ జనరల్ కె.ఎస్. కటోచ్‌కు ఎర్ చెస్ మార్షల్ జస్వంత్‌సింగ్ ట్రోఫీని ఈరోజున విమానదళ హెడ్ క్వార్టర్సువద్ద (న్యూఢిల్లీ) అందజేశారు

మంచి సామర్థ్యంగలిగి సర్వతోముఖ ఆటగాడుఅయినకి శ్రీ ఎర్ చెస్ మార్షల్ కపూర్ జస్వంత్‌సింగ్ జ్ఞాపకార్థం ఈ ట్రోఫీ కొత్తగా యేర్పాటు చేయబడింది. దీన్ని విమానదళ సిబ్బందికి దాని యిచ్చారు. సర్వీసెస్ ట్రోఫీ బోర్డు ప్రతిసంవత్సరం ఈ ట్రోఫీని "ఆసంవత్సరంలో సర్వీసెస్‌లో ఉత్తమ ఆటగానికి" బహూకరిస్తారు.

ఇరవై లక్షల వ్యయంతో మచిలీ రేవు అభివృద్ధి

హైదరాబాద్, ఏప్రిల్ 24 (నఫెసు)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనింగ్ కార్పొరేషను మచిలీపట్నం రేవు అభివృద్ధికై ఇరవై లక్షల రూపాయలు వినియోగించటానికి సంకల్పించినట్టు తెలిసింది.

మచిలీపట్నం రేవు నుండి ముడి ఇనుము, ఇతర రాష్ట్రాలకు జపానుకు మొదలైన విదేశాలకు బంపటంద్వారా కార్పొరేషనుకు ఖర్చులలో 10 రూపాయల చొప్పున కలిసివస్తుందని కూడా ఆ కార్పొరేషను భావించినట్టు తెలుస్తుంది

ఈ రేవు అభివృద్ధి పథకానికి బడ్జెట్‌లో అవకాశమున్నప్పటికీ చెన్నపట్నంలో దగిన అభివృద్ధి కనిపించలేదు. ఇటీవల ప్రభుత్వ రాజధానాశాఖ మంత్రి శ్రీ మీర్ అహమ్మదు అలీఖాను ఉన్నప్పుడు వారు ఏర్పాటు చేసిన ముక్కోణపు సమావేశంలో, ఈ రేవు విస్తరణకై ఇరవై లక్షల మేరకువినియోగించాలని నిర్ణయం జరిగింది.

ఈ రేవు విస్తరణ పథకంలో రెండు మైళ్ల బాడవున కాలవ తవ్వకం. కొత్త "బర్త్" నిర్మాణం మొదలైనవి పనులు జరుగుతాయి.

పోవియెట్ రష్యా నుండి అరువుతీసుకున్న యాభైవేల రూపాయల విలువ చేసే ఒక "డెర్రిక్" ను కూడా కొనటానికి వీరు నిశ్చయించారు.

మ్యాడ్రిడ్, ఏప్రిల్ 24 (పి టి ఐ)

అత్యవసర పరిస్థితి ప్రకటన దాటి నుండి భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టయిన 1048 మందిలోనూ ఈనెల ఒకటవ తేదీ నాటికి 850 మంది విడుదల అయినట్టు లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

రేపల్లిబాకులో దళపతులు శిక్షణ శిబిరం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 (ఏ. యస్. యస్)

మహబూబ్‌నగర్ జిల్లా రేపల్లి బాకు గ్రామీణ అత్యవసర పరిస్థితి కమిటీల అధ్యక్షులు, దళపతులకు ఈ నెల 14 నుండి పదు రోజుల పాటు శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు

ప్రభుత్వం నిర్ణయించిన అంశాలు:- వ్యవసాయం, పశుపోషణ, చిన్న నీటి వనరులు, సహకారం, సామూహిక విద్య డిపెన్సు లేబర్ బ్యాంకుల నిర్వహణ గ్రామ శిక్షణలలోను, శ్రమదానం పారిశుధ్యం గ్రామీణ క్రీడలు ప్రథమ చికిత్స మొదలయిన వాటి నిర్వహణలలోను వీరందరికి శిక్షణను యిచ్చారు

ఈ శిక్షణా శిబిరానికి, వాగర్ కర్నూలు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ యస్. మంజపారుద్దీన్ ప్రారంభోత్సవం చేసారు

ఈ కార్యక్రమాలపట్ల ఉత్సాహాన్ని చూపి, విజయవంతంగా అమలుజరుపాలని సమితి అధ్యక్షుడు శ్రీ పి రామచంద్రారెడ్డి శిబిరవాసులకు ఉద్బోధించారు.

వెంకటాయపల్లిలో యువజనమండలి స్థాపన

హైదరాబాదు, ఏప్రిల్ 24

కరీంనగర్ జిల్లా గంగాధర పంచాయతీసమితి గుమ్మం వెంకటాయపల్లి వద్ద ఈనెల 15వ తేదీన యువజన మండలిని శ్రీ అంబయ్య అధ్యక్షతను ప్రారంభోత్సవం జరిగింది.

మండలి కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు శ్రీ అనంతరెడ్డి అధ్యక్షుడు, శ్రీ బాల్ రెడ్డి ఉపాధ్యక్షుడు శ్రీ రాజమల్లయ్య కార్యదర్శి.

వర్ధమాన దేశాలకు పశ్చిమ జర్మనీ ప్రైవేటు పెట్టుబడి పెరిగేఅవకాశం

బెర్లిన్, ఏప్రిల్ 24 (నఫెసు)

వర్ధమాన దేశాలకు ఆర్థిక సహాయం పై పన్నులు తగ్గింపుకై పశ్చిమజర్మనీ ప్రవేశపెట్టబోతున్న ఒక ప్రత్యేకచట్టం వలన ఆదేశాలకు ప్రైవేటు పెట్టుబడి పెరిగి కాగలదని భావిస్తున్నారు.

వచ్చేనెలలో పార్లమెంట్ రిలో ఈ బిలు తాలూకు ముసాయిదా ప్రవేశపెడతారు.

ఆదిశరకు విదేశాలకు ఇస్తున్న పెద్ద మొత్తాలకు బదులు ఈ చట్టం వలన నియమిత ప్రయోజనులకు మాత్రమే పశ్చిమ జర్మనీ ధనసహాయం చేయటానికి వీలుపడగల్గుతుంది.

చిక్కడపల్లికి మహిళా సిబ్బందికల బ్యాంకు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

నిర్వాహక సిబ్బంది అంతా మహిళలే ఉండే బ్యాంకు ఒకటి త్వరలో చిక్కడపల్లి లో ప్రారంభ మవుతుంది

ఇది కెనరా ఇండస్ట్రియల్ బ్యాంకింగ్ సిండికేట్ శాఖ. ఈ విషయాన్ని నేడు విలేకరులకు తెల్పుతూ సిండికేట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. ఎ. పాయి ఈ యేడు దేశంలో కొత్తగా 14 శాఖలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతించినదని చెప్పారు బందులో మండి శాఖ గు ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రారంభిస్తారు. నగరంలో రెండు చిక్కడపల్లి, వరంగల్ జిల్లా నవగానవలి రాయదుర్గ్‌లో ఒక్కొక్కటి

మహిళా సిబ్బందికల తొలి బ్యాంకు

మహిళాసిబ్బంది నిర్వహిస్తున్న తొలి బ్యాంకు బెంగుళూర్‌లో ఉన్నదని చాలా విజయవంతంగా పనిచేస్తున్నదని శ్రీ పాయి అన్నారు త్రివేంద్రంలో ఇటీవలె అటువంటి బ్యాంకు ప్రారంభించారు మూడవది హైదరాబాద్‌లో ప్రారంభిస్తారు.

ఈ బ్యాంకు అన్ని రకాల బ్యాంకింగ్ వ్యాపారాన్ని సాగిస్తుంది ప్రధానంగా స్త్రీలకోసమే సాధించి పెట్టటానికి అధికారులు బ్యాంకింగ్ పనులు తెలుసుకోవచ్చును

ఏ.జి. ఆఫీసులో ఇద్దరు గుమస్తాలపై ఫోర్జరీనేరం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఏప్రిల్ 24

అక్కౌంటెంట్ జనరల్ ఆఫీసులోని ఇద్దరు గుమాస్తాలను ఒక ప్యూమను ఫోర్జరీ మోసం నేరాలక్రింద, శివనగర మేజిస్ట్రేటు శ్రీ యాదగిరిరావు విచారించి కేసును సెషన్సుకు కమిట్ చేసారు.

అక్కౌంటెంట్ జనరల్ ఆఫీసులో అప్పర్ డివిజను గుమాస్తా అబ్దుల్ ఘనీ, లోయర్ డివిజను గుమాస్తా గౌస్ మొహిద్దీనులు యిద్దరు హైదరాబాదు స్వోస్ హోం. సూనరింటెండెంట్ సమర్పించినట్టుగా;

రు 708-62 నయాపైసలకు ఒక కంటెనుకెంటు బిల్లును ఫోర్జరీచేసి స్వప్రయోజనాలకు, దీనిని వెంటనే ఎ.జి. ఆఫీసులో డబ్బు క్రింద మార్చటానికి ఆఫీస్ అసిస్టెంటు అక్కౌంటెంటు జనరల్ పోలీసులకు రిపోర్టు చేసారని వారు దర్యాప్తు చేసి, పై ముగ్గురిమీద కేసులు పెట్టారని. ప్రాసిక్యూషను వారు పేర్కొన్నారు.

గ్యాస్ సరఫరా కోసం క్యాంబేనుండి పైప్‌లైన్లు

ఇటాలియన్ కంపెనీకి కంట్రాక్టు ఇస్తున్నట్టు శ్రీ మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి. టి. ఐ.)

గ్యాస్ సరఫరా కోసం క్యాంబే నుండి పైప్ లైన్లు వేయడానికిగాను ఒక ఇటాలియన్ కంపెనికి కాంట్రాక్టు ఇవ్వడం జరుగుతుందని త్వరలో వేలాంటాక్టు పత్రంపై సంతకాలు జరగగలవని కేంద్ర గనులు ఇంధనం శాఖల మంత్రి శ్రీ కె డి మాలవీయ నేడు లోక్ సభలో ప్రకటించారు.

పైపులు రూర్కెలా ఉక్కు కర్మాగారంలో తయారు చేస్తున్నారని కూడా అయన శ్రీ కె మెహతా ప్రశ్నకు సమాధానం చెబుతూ తెలియజేశారు

సికింద్రాబాదు దుకాణదార్లకు లైసెన్సులులేని హాకర్ల బెడద

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాదు ఏప్రిల్ 24

హైదరాబాదు అడిషనల్ మునిసిపల్ కమిషనరుకు [సికింద్రాబాదు డివిజను] పోలీస్ అసిస్టెంట్ కమిషనర్‌కు సికింద్రాబాదు నేరేడ్ మేట్ సమీపంలోని దుకాణదార్లు పంతకాలు చేసిన వినతి పత్రాలు సమర్పించారు, లైసెన్సులులేని అమ్మకందార్ల మూలంగా వారి వ్యాపారానికి తీవ్ర నష్టం కలుగుతున్నదనీ దాని నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలని అ వినతి పత్రంలో వారు అర్థించారు.

తాము ప్రభుత్వానికి పన్ను కడుతున్నామనీ, కాబట్టి లైసెన్సులు లేని వర్తకులవల్ల తాము నడుతున్న ఇబ్బందుల నుండి తమకు రక్షణ కల్పించాలని వీరు అందులో విజ్ఞప్తి చేశారు, పాదచారులకై ఉద్దేశించిన పేవ్‌మెంట్లను వీరు దుర్వినియోగం చేస్తూ చాలా ఇబ్బందులు కలిగిస్తున్నారని కూడా వీరు ఆ పత్రంలో ఆరోపించారు,

కంటోన్మెంట్ పాంతంలో పంచదార ఎద్దడి

(ఆంధ్రభూమి విలేకరి)

సికింద్రాబాదు, ఏప్రిల్ 24

కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రజలు పంచదార ఎద్దడితో బాధ పడుతున్నారు. చిల్లర వర్తకులు పంచదార ధర కిలో రూ. 1.75 నయాపైసల వరకు పెంచారు సికింద్రాబాదులో పంచదార బస్తా ఒక్కటి 160 రూపాయల చొప్పున అమ్ముతున్నారని చిల్లర వర్తకులు చెప్పుతున్నారు.

ప్రభుత్వం ఈ పరిస్థితిలో జోక్యం కలిగించుకుని బ్లాక్ మార్కెటింగ్ నివారణకు సత్వర చర్యలు తీసుకొని ఈ పరిస్థితికి బాధ్యులైనవారిపై చర్య కూడా తీసికోవాలని, సికింద్రాబాదు కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు శ్రీ పి. జగన్నాథం విజ్ఞప్తి చేశారు.

జెరూసలెంలో ప్రశాంతత

రిపాయీ ప్రభుత్వ సభ్యుల అరెస్టు

జెరూసలెం (జోర్డాన్ పాంతం) ఏప్రిల్ 25 (రాయిటర్)

వారం అనుకూల ప్రదర్శనల తరవాత నిన్న రాత్రి నేడు ఉదయం జెరూసలెం నగరంలోని జోర్డాన్ పాంతం ప్రాంతంలో సర్పడింది

ఇక్కడికి కైరోకు మధ్య యునైటెడ్ అరబ్ ఎయిర్ లైన్స్ విమానాలు తిరిగి రాకపోకలు ప్రారంభించాయి

అమాన్ కూడా ప్రశాంతంగా ఉన్నట్టు వార్త వచ్చింది ఈ వారాంతంలో జరిగిన ప్రదర్శనల సందర్భంలో నలుగురు అల్పవ్రతులలో మరణించారు 27 మందికి చికిత్స చేయడం జరిగింది సుమారు 150 మంది విద్యార్థులను అరెస్టు చేయడం జరిగింది

అధికారం కోల్పోయిన రిపాయీ ప్రభుత్వానికి చెందిన 11 మంది సభ్యులను ప్రదర్శనలు జరపడానికి ప్రోత్సహించిన నేరంపై అరెస్టు చేయబడారు

వివిధ భాషలలో పిల్లల పుస్తకాల ప్రచురణకు సంకల్పం

న్యూఢిల్లీ ఏప్రిల్ 24

బాలల గ్రంథ సంస్థను ఇప్పుడు నిధులు సమకూడడంతో భారత రాజ్యాంగచట్టంలోని ఎనిమిదవ షెడ్యూలులో పేర్కొన్న భారతీయ భాషలన్నింటిలోనూ బాలల పుస్తకాలు ప్రచురించడానికి ఉద్దేశిస్తున్నది

ఇంతవరకు ఈ గ్రంథ సంస్థ రూ. 12 500 ల ఖర్చుతో ఇంగ్లీషులోనూ హిందీలోనూ ఒక పుస్తకం ప్రచురించింది రెండవ పుస్తకం తాలూకు హిందీ అనువాదం అచ్చులో ఉంది. ఈ పుస్తకం ప్రచురణకు రూ. 25 000 లు ఖర్చు అవుతుందని అంచనా.

ఈ విషయాలు ఈవేళ లోక్‌సభలో శ్రీ ఎస్. కందప్పన్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేంద్ర విద్యామంత్రి డా. పి. వి. కె. ఎల్. శ్రీమాలి తెలియచేశారు.

ఈ గ్రంథ సంస్థ ప్రచురించే పుస్తకాలు అన్నీ దీనికి పుస్తక ప్రచురణ నిమిత్తం ప్రభుత్వం సహాయకగ్రాంటు ఇచ్చిందని కూడా కేంద్ర మంత్రి తెలియచేశారు

పెరంబూరు కర్మాగారంలో మోటారు శకటాల నిర్మాణం

మద్రాసు ఏప్రిల్ 24 (పి.ఐ)

పెరంబూరు ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ సంవత్సరాంతంలోగా మోటారు శకటాల ఉత్పత్తి ప్రారంభం కాగలదని నిశ్చయనీయంగా తెలిసింది

కర్మాగారం అధికారి ఒకరు పత్రికా ప్రతినిధితో ఒక సమావేశంలో తయారైందని కూడా తెలియ చేశారు.

మీటర్ గేజ్ పెట్రోల్ విడిభాగాలు ఉత్పత్తి కూడా ఈ కర్మాగారం మొదలు పెట్టింది. పెట్రోల్ విడిభాగాలను కలపటం కూడా ఈ సంవత్సరంలోనే జరుగుతుంది.

ఈ కర్మాగారంలో డీజిల్ రైలు పెట్టెల నిర్మాణానికి కూడా పథకాలు సిద్ధమైనాయి.

1962-63 సంవత్సరాలలో ఈ కర్మాగారం 660 పెట్టెలు తయారు చేసింది. అయితే ఇందులో లోపాలి వర్నిచర్ సమకూర్చలేదు ఇందులో 672 పెట్టెలు కర్మాగారం ప్రయాణానికి అనువుగా దిద్ది బయటికి పంపింది. మిగిలినవి ఫర్నిచర్ లేకుండానే బయటకు పంపింది

1963-64 సంవత్సరాలలో ఈ కర్మాగారం ఉత్పత్తి లక్ష్యం 642 ఫర్నిచర్ సౌకర్యాలు లేని పెట్టెలు ఇందులో 591 పెట్టెలలో ఈ కర్మాగారంలోనే తీర్చి దిద్దుతారు,

స్వర్గీయ రాహుల్ జీ చితాభస్మం గంగానదిలో నిమజ్జనం

వారణాసి, ఏప్రిల్ 24

మహా పండితుడు భాషా శాస్త్ర, చారిత్రకుడు స్వర్గీయ రాహుల్ సాంకృత్యాయన చితాభస్మం నేడు గంగానదిలో నిమజ్జనం కావింపబడినది

డార్జిలింగ్ నుండి తీసుకొనివచ్చిన ఈ చితాభస్మాన్ని, గంగానదిలో నిమజ్జనం చేయడానికి ముందు, పారనార్‌లోని మూలగంధ కుటి విహారంలో ఉంచారు. అక్కడ రాహుల్ సాంకృత్యాయన అంత్యక్రియలు బౌద్ధ సాంప్రదాయానుసారం జరుపబడినవి.

రాష్ట్రంలో వ్యవసాయ కార్యక్రమాల సమన్వయ సంఘం ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 24.

ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయ కార్యక్రమాలకు సంబంధించిన శాఖలు వివిధ మధ్య సమన్వయం వుండడానికి సమన్వయసంఘం తీసుకోను నిర్ణయాలు అవసరం లేకుండా అమలు పరచడానికి, అ సంఘానికి సంపూర్ణాధికారం వుండడానికి వీలుగా ముఖ్యమంత్రి అధ్యక్షతన సంబంధించిన శాఖలమంత్రులతో రాష్ట్ర మంత్రివర్గంలో వ్యవసాయ ఉత్పత్తి సంఘాన్ని ఏర్పాటు చేయాలిఅని భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ సూచించింది 1962 జూలై నెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులప్రకారం సంబంధించిన శాఖల మధ్య పటిష్టమైన సమన్వయంవుండడానికి వీలుగా ఆయా శాఖలలో సమన్వయ సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి వీటిలో సమన్వయ సంఘం నెం 1 వ్యవసాయం నీటిపారుదల విషయాల్ని పరిశీలిస్తుంది మంత్రులు సంబంధించిన అధికారులతో ఏర్పాటు చేయబడిన ఈ సంఘం వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలను సమర్థవంతంగా మరుపుగా అమలు పరచగల స్థితిలో వుందని మంత్రివర్గ స్థాయిలో ప్రత్యేకంగా వ్యవసాయ వుత్పత్తి సంఘాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తున్నది. అయితే సమన్వయ సంఘం నెం.1కి ముఖ్యమంత్రి అధ్యక్షులుగా వుండాలని ప్రభుత్వం నిర్ణయించింది.

బస్సుతో రైలుఢీకొని 7 గురి మృతి

కొలంబోవద్ద దుస్సంఘటన

కొలంబో ఏప్రిల్ 24 (పి.టి.ఐ)

కొలంబోకు వస్తున్న రైలు ఇక్కడకు పదిమైళ్ళ దూరంలో లెవల్ క్రాసింగ్ వద్ద ప్రయాణికుల బస్సులో ఢీకొన్న ఫలితంగా 7 గురు మరణించారని. 10 మంది గాయపడ్డారని తెలిసింది. వారిలో ఎనుగురు తీవ్రంగా గాయపడారని ఇక్కడకు అందిన తొలి వార్తలు పేర్కొంటున్నాయి.

క్షతగాత్రులకై గురైనవారు బస్సు ప్రయాణికులు.

ఇబ్రహీంపట్నం పంచాయతీ సమితి బ్లాకు విభజన

హైదరాబాద్, ఏప్రిల్ 24 (ఏ. యస్. యస్.)

ఇబ్రహీంపట్నం పంచాయతీ సమితి బాక్ ప్రథమదశ పూర్తి ఐనందున, దానిని ఇబ్రహీంపట్నం పంచాయతీ సమితి బ్లాకు మహేశ్వరం పంచాయతీ సమితి బ్లాకుల క్రింద రెండుగా విభజించారు

ఇబ్రహీంపట్నం పంచాయతీ సమితి బాకు ఎన్నిక ఈ నెల 19వ తేదీన జరిగింది శ్రీ యస్. అనంతరెడ్డి సమితి అధ్యక్షుడుగాను యాదాద్రి గ్రామ సర్పంచి (శ్రీ బి కిష్టారెడ్డి ఉపాధ్యక్షుడుగాను ఏకగ్రీవంగా ఎన్నికైనారు

పారోత్పత్తి కార్యక్రమాలను సమర్థవంతంగా మరుపుగా అమలు పరచగల స్థితిలో వుందని మంత్రివర్గ స్థాయిలో ప్రత్యేకంగా వ్యవసాయ వుత్పత్తి సంఘాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తున్నది. అయితే సమన్వయ సంఘం నెం.1కి ముఖ్యమంత్రి అధ్యక్షులుగా వుండాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వింగ్‌రేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

కావలెను

వింగ్‌రేణి కాలరీస్ కంపెనీ హాస్పిటల్సులో ఆడ నర్సుల ఇండస్ట్రియల్ దరఖాస్తులు తీసుకోబడును. జనరల్ స్టోరీ మరియు/లేక బైవాఇఫ్ అండ్ మెటర్నిటీలో అనస్థీషియా థియేటరులోనూ అనుభవం వుండాలి. వేతనం గ్రేడు నెలకు రు. 75-5-110-ఇబి-6-134. కరువు భత్యం రు. 50/- మించి రు.67/- వరకు. అదనం ప్రతి మూడునెలలకు ఒక నెల లేపక్ వేతనం బోనస్‌గా ఇవ్వబడుతుంది. ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుయిటీ, సంవత్సరానికి ఒకసారి స్వగ్రామానికి రాను పోను రైల్వే ఛార్జీలు కూడా లభించును. అనుభవం బాగా వున్నవారికి, ఆ అనుభవాన్నిబట్టి ఉండే ఉన్నతవేతనం స్కేలు ఇవ్వబడుతుంది.

అభ్యర్థులను మెడికల్ సర్టిఫికేట్ తోడ్పాటుతో పరీక్షలోగాని ఉత్తీర్ణులై వుండాలి ఇదిగాకుండా ఇంగ్లీషులో సర్టిఫికేట్ (మిడ్ వైఫరీ మరియు జనరల్ నర్సరీ) హయ్యర్ గ్రేడు పరీక్షలో కూడా ఉత్తీర్ణులై వుండాలి. తెలుగు భాష బాగా వచ్చి వుండాలి. వయస్సు 1-5-63 తేదీనాటికి 35 సంవత్సరాలకు మించరాదు.

వివాహితులై వనర్సులకు అప్ ఫర్నిష్డ్ క్వార్టర్సు ఖాళీగా ఉన్నప్పుడు ఉచితంగా ఇవ్వబడును. అవివాహితులకు హాస్టల్ వసతి ఏర్పాటు చేయబడును.

ఎన్నికోబడినవారు ఒక సంవత్సరం ప్రొబేషన్‌లో వుంటారు. సంతృప్తికరమైన రిపోర్టును సంపాదించుకోవడంమీద ఉద్యోగంలో కన్ఫర్మేషను ఆధారపడి ఉంటుంది. కన్ఫర్మేషను తర్వాత ఉద్యోగంలో ప్రవేశించిన తేదీనుంచి 5 సంవత్సరాలు ఈ కంపెనీలో పనిచేయగలమని ఒక బాండును వ్రాసి ఇవ్వాలి.

దిగువ తెలిపిన చిరునామాకు దరఖాస్తులను స్వయంగా అభ్యర్థులు వ్రాసి యోగ్యతా పత్రాలతో సహా 18-5-1963 తేదీలోగా అందేటట్లు పంపాలి.

ది చీఫ్ సర్జన్ అండ్ మెడికల్ ఆఫీసర్ ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పి. ఓ. కొత్తగూడెం కాలరీస్, భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ (ఆంధ్ర ప్రదేశ్)

వ్యవసాయోత్పత్తికి సమన్వీత పథకం

(ఆ పేజీ తరువాయి)

చేయాలి. ఈ ఫ్యాక్టరీలకు కావలిసినంత చెఱుకు లభ్యం కావడంలేదనీ అయితే దానిలో వడ్డీ చార వచ్చే పాలు చాల తక్కువగా ఉన్నదనీ పిర్యాదులు ఉన్నాయి అందువల్ల చెఱుకు పంట ఎక్కువ చేయడమేగాక పంచదార దిగుబడి ఎక్కువలభించేరకం చెఱుకునివండించాలి.

కొన్ని ఫిర్యాదులు

రాష్ట్రాలలో పరిస్థితులు ప్రత్యేక అవసరాలతో సమిత్తం లేకుండా కేంద్రం వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమాలను నిర్ణయిస్తుందనీ, ఆ పథకాలు సమర్థవంతంగా అమలు జరగక పోవడానికి అదొక కారణమన్న ఫిర్యాదులు కూడ ఉన్నాయి ఆ ఫిర్యాదు ఆంధ్ర ప్రదేశ్‌కు కూడ వర్తిస్తుంది. వ్యవసాయ కార్యక్రమాలకుకేటాయించిన నిధులను రాష్ట్రప్రభుత్వాలు యథేచ్ఛగా వినియోగించుకోడానికి వీలు ఉండనే ఉన్నదని శ్రీ శ్రీనివాసాయయన్ చెప్పారు ఉత్పత్తి కార్యక్రమాలలో ఒక దానికి కేటాయించిన మొత్తాన్ని మరొక వ్యవసాయ కార్యక్రమానికి అవసరమైతే వినియోగించుకోవచ్చును.

నిజానికి వ్యవసాయోత్పత్తులు పెరిగిపోవడానికి తగిన పథకాలుగాని, మంచి పథకాలు గాని లేకపోవడం కారణంగా కాదు. రైతులలో నిర్వహణ పద్ధతులు కార్యక్రమ సమన్వయం, విస్తరణ ఏజన్సీల పనిలో లోపాలు దానికి కారణం. రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదిస్తూన్న ప్రణాళిక రచనా సంఘం కాలూకు జట్టు ఈ పరిస్థితులను మెరుగు పరచగలిగితే ఆంధ్రప్రదేశ్ రైతులు వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికి సంబంధించిన సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించగలరు.

ఆహారోత్పత్తి పెంపుదలతో ఆహార వస్తువుల ధరలు ముడిపడి వున్నాయి ఆహార ఉత్పత్తి పెంపుదల ఆహార ధరలు అదుపులో ఉంచడానికి తోడ్పడకపోతే అసలు లక్ష్యమే చేయి జారిపోతుంది ఇందుకు మరికొన్ని ఇతర చర్యలు అవసరం. దళారులూ మిల్లు యజమానులూ, స్వలాభాల కోసం ధరలు పెంచకుండా నివారించాలి. ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం తరపున సహకార సంస్థలూ కొనుగోలుచేసే ధాన్యాన్ని "అవసర సమయంలో వినియోగానికి" నిలవ చేయాలి ఆ విధంగా చేస్తే ధరల పెరుగుదల నిరోధానికి అది తోడ్పడగలదు

పౌరరక్షణ కార్యక్రమం

జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా పౌర రక్షణ సంస్థ ఏర్పాటు అత్యవసరమైనది పౌరరక్షణసంస్థను శాశ్వతసాయిలో వెలకొల్పాలని ఇప్పుడు నిర్ణయించారు

ఈ సందర్భంలో హైదరాబాదు నగరంలో పౌరరక్షణ శిక్షణ సంస్థను వెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వం చేసిన నిర్ణయం హర్షదాయకమైనది పౌరులను ఆట్టహారిగా పౌరరక్షణ చర్యలలోనూ హోంగార్డు దళసభ్యులుగా బాధ్యతలు నిర్వహించడంలోనూ శిక్షణ ఇవ్వబడుతోంది అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు శాంతి భద్రతల రక్షణలోనూ విమాన దాడుల సమయంలో ప్రజలకు రక్షణఏర్పాటులోనూ ప్రజలలో పుకార్లనూ. భయాందోళనలనూ అరికట్టడానికి వారు పోలీసులకు సహాయ పడగలరు వారు వరదలు మొదలయిన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు సహాయపడగలరు.

ప్రజాసేవా దృష్టిలో ఇట్టి కార్యకలాపాలను నిర్వహించే అధికార అనధికారులు శిక్షణ పొంది ఉండటం చాల అవసరం ఐతే హోంగార్డు దళసభ్యులు పోలీసు శాఖలో మరొక భాగంగా తయారు కాకుండా చూడాలి. అమెరికా బ్రిటను ఫ్రాన్సు. స్కాండినేవియా దేశాల వంటి యితర ప్రజాస్వామిక దేశాలలో మాదిరిగా మనదేశ ప్రజలకు స్వయం శిక్షణ, స్వచ్ఛందసేవలలో

నగరంలో చక్కెరకు గరిష్ఠ ధర 118 నయాపైసలు నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 24

చక్కెర అమ్మకంలో భారీ ఎత్తున సాగుతున్న బ్లాక్ మార్కెటింగును నిరోధించడానికి హైదరాబాద్ జిలా కలెక్టర్ శ్రీ వి కె బావా భారత రక్షణ నిబంధనల కింద చర్యగైకొంటూ చక్కెర చిల్లర అమ్మకం గరిష్ఠధర కిలోకు రూపాయి వద్దనిమిది నయాపైసలు నిర్ణయించారు. ఇప్పుడు చిల్లర దుకాణాల్లో రూపాయి డెబ్బైఐదు నయాపైసలకు కిలో చొప్పున అమ్ముతున్నారు.

చిల్లర వర్తకులు చక్కెర తెచ్చుకోవలసిన టోకు వ్యాపారులకు కలెక్టరు లైసెన్సులుకూడా జారీచేశారు

ఇంటనగరాలలోని టోకు వ్యాపారస్థులకు నరహరాచేయడానికిగాను నిజాం షుగర్ ఫ్యాక్టరీ తమ స్టాకులను హైదరాబాద్ నిజామాబాద్ నగరాలలోని తమ గోదాములకు రవాణా చేయాలని కలెక్టరు కోరారు

ఇంటనగరాలతోసహా హైదరాబాద్ జిల్లాకు 1,570 టన్నుల చొప్పున కోటా కేటాయించారు ఈ కోటా మే రకు ఫ్యాక్టరీ చక్కెర స్టాకులు ఇంటనగరాలలోని తమ గోదాములకు రవాణా చేసింది

ఏప్రిల్ 26 ఉదయం నుండి చిల్లర వర్తకులు చక్కెర నిర్ణీత ధరకు అమ్మాలని కలెక్టరు ఆదేశించారు

పండితులలో వివిధోపయోగ చారులకు ఇబ్బంది కలుగకుండా పరిమిత పరిమాణంలో ఇంట నగరాలలోని ఫ్యాక్టరీ గోదాములవద్ద మధ్యాహ్నం పూటనుండి చక్కెర అమ్మకానికి కలెక్టర్ ఏర్పాట్లు కూడా చేశారు

చక్కెర మార్కెట్ నుండి మాయమైపోయిందని ఫ్యాక్టరీలు చక్కెర స్టాకులు భారీఎత్తున చేసి పెట్టడాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం అవసరమైతే నిర్బంధాలు విధించి రాష్ట్రాలకు కోటాలు నిర్ణయించినప్పటి నుండి చక్కెర బ్లాక్ మార్కెట్ చాలా ఎక్కువై పోయిందని తనకు ప్రభుత్వానికి వచ్చిన ఫిర్యాదులను పురస్కరించి కలెక్టర్ ఈ చర్య తీసుకున్నారు

ప్రభుత్వం పరిస్థితిని శీఘ్రంగా కనిపెడుతున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు మన విలేఖరితో చెప్పారు

టోకు వర్తకులు లేదా చిల్లర వ్యాపారస్థులు ఎవరు ఎట్టి అక్రమం తలపెట్టినా భారత రక్షణ నిబంధనల కింద కఠినాతికఠినంగా తీవ్ర చర్యగైకొనగలమని ఆ ప్రతినిధి అన్నారు

శ్రీ విశ్వనాథకు ఈనెల 26న నగరంలో సన్మానం

హైదరాబాదు ఏప్రిల్ 24

1962 సంవత్సరానికి సాహిత్యంలో జాతీయ అవార్డుపొందిన శ్రీ విశ్వనాథ సత్యనారాయణను సన్మానించడానికి ఆంధ్రసారస్వత పరిషత్తు ఆవరణలో ఏప్రిల్ 26 సాయంత్రం 6-15 గంటలకు బహిరంగసభ జరుగుతుంది. ఇదే సమావేశంలో ఎనిమిదీ ప్రచురించిన ఆరు పుస్తకాల ఆవిష్కరణ జరుగుతుంది.

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ డాక్టర్ డి యస్ రెడ్డి అధ్యక్షత వహిస్తున్నారు

కేంద్ర సమాచార శాఖ మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి శ్రీ విశ్వనాథకు సన్మానం జరుపుతారు

డాక్టర్ వెంకటావధాని విశ్వనాథ సాహిత్యంపై ప్రసంగిస్తారు

అరబ్ సేనకు ఆదేశం

(1వ పేజీ తరువాయి)

బాల పట్ల చికాకు చెంది పాలస్తీనాలో గల తమ అస్థుల రక్షణకై కైరోపై ఆశలు పెట్టుకొన్నారు

ఈ ఆశతోనే వారు హుసేన్ రాజు కూడా అరబ్ సమాఖ్యలో చేరాలని ఆ విధంగా జరిగినట్లైతే తమ ఆశలు ఈడేరగలవని భావిస్తున్నారు

అరబ్ సమాఖ్య పటిష్టం కాకముందే ఇజయేల్ సైనిక చర్యలు జరుపి అవకాశాలు లేక పోలేదని దౌత్య వర్గాలు అందోళన చెందడంలో ఆశ్చర్యం లేదు

జెరూసలెమ్ నగరంలో కర్ఫ్యూ

గత శనివారంనాడు జరిగిన ఘర్షణల బందరృంగా విధించిన కర్ఫ్యూ ఉత్తరువులను నిన్నటిరోజున కాలగడువుతో పాటు సడలించడంతో జెరూసలెమ్ కొత్తనగరంలో నిన్నమధ్యాహ్నంనుండి పౌరజీవనం యథావిధంగా మామూలుగా ఉన్నది దుకాణదారులు నెమ్మదిగా తమషాపులను తెరుస్తున్నారు.

ఉదయంపూటల మాత్రం రక్షణ దళాలు పౌరదారులను టాక్సీలను ఆపి ప్రభుత్వోద్యోగులు వైద్యులు అత్యవసరులకు కర్ఫ్యూ సమయాలలో తిరగడానికి యిచ్చిన అనుమతి పత్రాలను తనిఖీ చేస్తున్నారు.

పాత జెరూసలెమ్‌లోని పుణ్యక్షేత్రములు కొత్త జెరూసలెంలోను యాత్రికులు విదేశస్థులు స్వేచ్ఛగా తమ రాకపోకలను సాగించగలుగుతున్నారు తిరిగి వెళ్లవారు జామున 4గంటలకు కర్ఫ్యూ విధించిన అనంతరం విధులన్నీ నిర్మానుష్యం అయినాయి పైనికులు పోలీసుదళాలు నివాస నగరవీధులలో యితర పౌరసంచారమేమీ లేదు.

హైదరాబాదు ఏప్రిల్ 24

విశాఖపట్నం జిల్లాలోని పరవడ బ్లాకు 3వ దశ ప్రధాన కాల్వలను యాన్ని అక్కడినుంచి అంకలపాలెం వరకు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ బ్లాకు ఇక మీదట నుంచి కొత్తపాలెం బ్లాకుగా వ్యవహరించబడుతుంది.

గృహస్థి

హిందీ

అత్యద్భుతసాహసోపేతమైన కుటుంబ గాథాచిత్రము

a జెమినీ పిక్చర్

ప్రదర్శించబడుతోంది

ప్యాలెస్-హైదరాబాద్

రోజు 3 ఆటలు 3-30, 6-30, 9-30

అజంతా-సికింద్రాబాద్

రోజు 3 ఆటలు : 6-30, 9-30

నిర్మాత .... ఎస్. ఎస్. వాసన

దర్శకత్వం.... కిషోర్ సాహు

సంభాషణలు.... పండిట్ ముఖ్ రాంశర్మ

పాటలు .... షకీల్ బద్దాని

సంగీతం .... రవి

ఇంకా

నిలాలలో ముఖ్య కేంద్రాలలో కూడా

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ : 41255

100 కలోగా 9ముల తూకం

బుధవారం 24-4-1963

సన్నబియ్యం కొ:	54-00	64-00
సన్నబియ్యం పా:	68-00	75-00
దొడ్డు బియ్యం	49-50	54-50
వరంగల్ సూపర్ ఫైన్	75-00	81-00
అక్కుళ్ళు కొ:	49-00	53-00
19 వెం బి:	53-00	53-00
24 వెం బి:	64-00	65-00
యం కె. కె.	63-00	64-00
కుసుమ బి.	59-00	60-00
ఢిల్లి కోగాలు	62-00	38-00
కె. 12 బి:	59-00	60-00
తెల్ల కొన్నలు	43-00	43-00
చట్టి " 2 రం	80-00	84-00
పచ్చ "	84-50	85-00
పసుపు	147-00	146-00
పెద్ద కందులు	58-00	65-00
ఎర్ర కందులు	48-00	57-00
పెసలు	46-00	5[illegible]-00
మినుములు	70-00	74-00
పెసగలు	42-25	43-50
ఉలవలు	80-00	80-75
తెల్లం	72-00	65-00
మిర్చి	2[illegible]0-00	250-00
చింతపండు కొ	54-00	59-00
చింతపండు పచ	6[illegible]-00	80-00
ఉల్లి గడ్డ	15-50	17-50
గోధుమలు బి	67-00	70-00
మక్క	53-00	54-00
కుసుమలు	43-25	45-50
నువ్వులు	85-00	105-00
యిలాతి పలుకు	65-00	75-00
పెద్ద యిలాతి	94-00	95-00
ఆముదాలు	57-00	58-00
పత్తిగింజలు	34-50	37-00
మూలె	16-50	
పెద్ద కందిపప్పు	80-00	84-00
చిన్న కందిపప్పు	70-00	74-00
మినుప పప్పు	100-00	105-00
పెసర పప్పు	66-00	68-00
పెసగ పప్పు	53-50	53-50
పిరి పెసగ పప్పు	65-00	68-00
లంక పప్పు	53-00	56-00
ధనియాలు	79-00	80-00
యాతిఇలాయ	59-00	60-00

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 24

బులియన్ పండి రెడి	5[illegible]6-00
పుదీన	105-00
పాదరసం	2400
కర్పూరం	1450
లవంగాలు	330-00
మిరియాలు	157-00
రాగిముక్క	576-00
సీసం	193-00
తగరం	260-00
ఆర్జ్ సిల్క్	150-11-56

నూనె గింజలు రెడి

వేరుసెనగ పెద్దది	45-50
నిజాం	44-50
కొరమాండల్ రెడి	45-50

లోకసభనుండి కొందరు సోషలిస్టుల నిష్క్రమణ

(1వ పేజీ తరువాయి)

కంగా కొనసాగించడానికి బిల్లుగా రాజ్యాంగాన్ని సవరించడమొక్కటే దక్షిణ భారత ప్రజల సంతృప్తికి మార్గమని శ్రీ మనోహరన్ అన్నారు శ్రీ మనోహరన్ ప్రసంగానికి సభ్యులు ఎవరూ అంతరాయం కలిగి చలేదు

1975 తరువాత పరిస్థితిని సమీక్షించడానికి కమిటీ నియామకానికై పొందుపరచిన అంశం హిందీ మాట్లాడని ప్రజలకు ముఖ్యంగా దక్షిణ పాంతవారిని బుదిపూర్వకంగా మోసగించడానికేనని ఆయన అన్నారు దక్షిణ భారత ప్రజలకుసంతృప్తికరంగా ఉండేట్లు సవరణ చేసి పక్షంలో ఈ బిల్లుపై ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలని ఆయన కోరారు

బిల్లుకు మెహతాబ్ సమర్థన

అత్యుత్తమ శాసనాలలో ఒకటిని అభివర్ణిస్తు ఈ బిల్లు పట్ల డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ హర్షం వ్యక్తంచేశారు 1976 తరవాత పరిస్థితిని సమీక్షించడానికై కమిటీ ఏర్పాటుకు సభకు విశ్వాసం ఉండాలని ఆయన అన్నారు

ప్రకాశ్ వీర్ శాస్త్రి యాదవ్ వ్యతిరిక్తత

శ్రీ యాదవ్ (సోషలిస్టు) శ్రీ ప్రకాశ్ శాస్త్రి ఉభయులూ ఈ బిల్లును తివ్రంగా వ్యతిరేకించారు ఇంగ్లీషు తెలిసిన స్వల్ప సంఖ్యాకి స్వార్థ పరులకు రక్షణ కల్పించే సాధనమని శ్రీ యాదవ్ విమర్శించారు

కొంతమంది సోషలిస్టుల నిష్క్రమణ

పరిధాని ప్రసంగం పారంభించిన సందర్భంలో ఆయనచేత హిందీలో మాట్లాడించడానికి చేసిన యత్నం విఫలంకాగా కొంత మంది సోషలిస్టు సభ్యులు కోపంతో సభ వీడి పోయారు

ఈ బిల్లును ప్రవేశపెట్టిన తీరుణంలో కొంతమంది సభ్యులు అసంబద్ధంగానూ అవమానకరంగానూ, ప్రవర్తించారని పరిధాని అన్నారు.

దేశంలో మరెవ్వరూ చేయలేనంతగా హిందీ వ్యాప్తికి విరు నిరూపాతం కలిగించారని ఆయన అన్నారు.

కష్టమూ, ఆటలమూ అయినపరిస్థితులలో ఉన్నామని బాలవసరాలకు అనుగుణ్యంగా వర్తించడానికి తెలిసి తెలుబూ నిర్దుకు పోవడమూ అవసరమని ఆయన అన్నారు. 90 నిముషాల పాటుచేసిన ప్రసంగాన్ని ముగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు,

"శాస్త్రీక, సైద్ధాంతిక, పారిశ్రామిక ఆధ్యాత్మిక మొదలైన ప్రతిరంగంలోనూ భారతదేశం పురోగతి సాధించాలనేదే ప్రధానమైన విషయం ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే పనిచేయాలి. ఆయినా గైకొనాలి"

బిల్లుపై చర్చకు హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రేపు సమాధాన మిస్తారు,

కాశ్మీర్ చర్చలు

(1వ పేజీ తరువాయి)

ఇండియా తొలిసారిచ్చింది.

నేటి సమావేశంలో కూడా మొదటి రెండు రోజుల మాదిరిగానే సంభాషణలను మొత్తం మీద కాశ్మీరీ సమస్యపైనే కేంద్రీకరించారు

కొత్త ప్రతిపాదనలులేవు

కొత్త ప్రతిపాదనలు లేదా అశాలను గురించి చర్చించలేదని సర్దార్ స్వరణ్ సింగ్ ఒక విలేకరితో అన్నారు కాశ్మీర్ లో ద్వంద పరిపాలన కాశ్మీర్ లోయను అంతర్జాతీయ అధిపత్యాన్ని ఉంచడం మూడవ పార్టీ మధ్యవర్తిత్వంలవంటి ప్రతిపాదనలను గురించి ఎట్టి సంభాషణలు జరుగలేదని ఆయన అన్నారు

సంభాషణలకు సంబంధించి కరాచీలోని అమెరికా బ్రిటన్ రాయబారులో ఎవరూ తమను కలుసుకోలేదని అన్నారు

నగరంలో జరిగిన విందులు వివాహాలవంటి రెండు ఉత్సవాలలో మాత్రమే వారు లాంఛన ప్రాయంగా తమను కలుసుకున్నారని అన్నారు

చేటి సంభాషణలుముగిసిన అనంతరం కరాచీలోని అమెరికా బ్రిటను దేశాల రాయబారులు పాక్ ప్రతినిధిని వాయిదు శ్రీ భుట్టోను కలుసుకున్నారని ఆయనతో వారు దాదాపు 55 నిమిషాలపాటు గడిపారని తెలుస్తున్నది.

వారి ముగ్గురి మధ్య ఏ విషయాలపై చర్చలు జరిగినవో వెంటనే తెలియక పోయినప్పటికీ చర్చలు విఫలం కాకుండా చూడాలనే తమ తమ ప్రభుత్వాల అభిమతాలని వారుభయులూ శ్రీ భుట్టోకు తెలియచేసినట్లు ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ పథకం మంజూరు

హైదరాబాద్ ఏప్రిల్ 24

కరీంనగరు జిల్లా, మల్లాపూరు లోని ఎలిగడ గ్రామానికి 51 గృహోపకరణాలు 11 వ్యవసాయ అవసరాలు 1 పారిశ్రామిక సంస్థ 24 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తృత పరచడానికి చీఫ్ ఇంజినీరు (ఎలెక్ట్రికల్ సర్కిల్ పెద్దపల్లి) ఒక ప్రతిపాదనను ఆమోదిస్తూ, ఈ పథకానికి రు 88,080 లను కూడా మంజూరు చేశారు.

హైదరాబాదు నగరంలో చందూలాల్ బారాదరీలో 63 గృహోపకరణాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తృత పరచడానికి ఆయన మరొక ప్రతిపాదనను కూడా ఆమోదించారు ఇందుకుగాను రు 4950 లను మంజూరు చేశారు.

తెన్నేటి విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

వ్యతిరేకించాలని శ్రీ విశ్వనాథం సూచించారు.

360 మంది పుటడుగుల నీటిని కూడా వినియోగించుకోలేని మహా నగరానికి ఎక్కువ నీరు కేటాయించాలని కోండం విర్యచ్చక్తి ఉత్పత్తి చేసుకొని నీటిని అలెబియా సముద్రంపాలు చేయాలన్న ఉద్దేశ్యంతోనే అని ఆయన అన్నారు

ఈ వివాదాన్ని ఏ దైవ న్యాయస్థానానికి నివేదిస్తే గెలిచేది ఆంధ్ర రాష్ట్రం కాని పోటీకి తయారైన ఇతర రాష్ట్రాలు కావు అని ఆయన అన్నారు.

శ్రీ వావిలాల వ్యాఖ్య

శాసన సభ్యుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య మహారాష్ట్రమంత్రులు సభ్యత్వము ఈ సమస్యపై ఉపయోగిస్తున్న పద్ధతులను ఆయన తివ్రంగా విమర్శించారు.

రెండరు నోటీసు

వరంగల్ లోని రీజనల్ ఇంజనీరింగ్ కాలేజి కాజీపేట హాస్టలుకు ఈ దిగువ వ్రాసిన సామానులు 1-6-63 నుండి 1-5-64 వరకు సరఫరా చేయుటకు సీలు చేసిన రెండర్లు కాలేజియను సదరు రెండరు తేది 5-6-63 మధ్యాహ్నము 4 గంటలలోపుగా చాలులు చేయవలెను. వివరములు హాస్టలు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

1. వంటచెరకు
2. పాలు
3. నేయి
4. పప్పులు మిర్చి చింతపండు పోపు సామాను వగైరా
5. మాంసము, కోడి చేపలు, కోడిగ్రుడ్లు
6. దేశవాళీ కూరగాయలు
7. కాఫీపొడి
8. ఇంగ్లీషు కూరగాయలు
9. బియ్యము

వరంగల్ ప్రిన్సిపాల్ & వార్డెన్
తి. 20-4-1963

నేడే చూడండి ! నేడే చూడండి !!

శ్రీ హరిహర మూవీస్ వారి

తల్లి బిడ్డలు

నటీనటులు : కృష్ణకుమారి, కాంతారావు, హేమలత హరనాథ్, నాగయ్య, లింగమూర్తి శివరావు మీనాకుమారి.

దర్శకత్వం
పి. ఎస్. శ్రీనివాసరావు

సంగీతం
వి. శంకరరావు
(హైదరాబాద్)

దిల్‌షాద్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటల సమయాలు : 2-45, 6-00, 9-30

—శ్రీ వేదవతి ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్—

రేపే మధ్యాహ్నం 12-30 గంటలకు విడుదల

అత్యద్భుతమైన సంగీత, ప్రణయ రసప్రధాన చిత్రం-

నవకేతన్ వారి

తేరె ఘర్ కే సామ్నే

నటీనటులు : దేవానంద్ నూతన్, ప్రవీణ్ చౌదరి, రషీద్ ఖాన్, హరీం దవాత్ చటోపాధ్యాయ, ప్రతిమాదేవి, రాజేంద్రనాథ్, ఓం ప్రకాష్

నిర్మాత	రచన దర్శకత్వం	సంగీతం
దేవానంద్	విజయానంద్	ఎస్. డి. బర్మన్

లిబర్టీ బషీర్ బాగ్ | ప్రకాశ్ మంగళ్ హాట్ | మనోహర్ సికింద్రాబాద్

మూడు థియేటర్లలో ఎడ్వాన్స్ బుకింగ్ పగలు 10-00 మొదలు 1-00 . వరకు తిరిగి మామూలు ఆటల సమయాలలోను గలదు.

శుక్రవారం, శనివారం, ఆదివారం రోజు 4 ఆటలు:
12-30. 3-30, 6-30, 9-30

—శ్రీ జాలాజీ పిక్చర్స్ రిలీజ్—

ఆకాశవాణి

శుక్రవారం 26-4-1963

హైదరాబాద్- ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 3-30 సుప్రభాత్: కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని 7-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రస్తుతాంశం 7-20 గాంధీ మార్గము 7-30 వేణువు నిలయ విద్వాంసుడు 7-45 ఆంధ్రోని మాత్యూస్: వయొలిన్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 దేశభక్తి పాటలు 8-30 టి. విశ్వనాథన్ 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికులకార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 డి. కే పట్టమ్మాళ్ ఎన్ శ్రీరామశర్మ వయొలిన్ 1-30 ఆంధ్రోని మాత్యూస్: వయొలిన్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వరకె 3-10 ఉర్దూలో వార్తలు 3-20 హైదరాబాద్ బి వరకె 2-30 ప్రసార సమాప్తి.

సా: 4-10 సాయంకాల ప్రకటనలు కార్యక్రమ వివరణ 4-15 హిందీయ వార్తలు 5-20 మరాటీలో తెలుగులో 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీవర్ (హింది) 7-30 హైదరాబాద్ బి వరకె 7-45 కర్ణాటక సంగీతం కరేరి మద్రాస్ నుండి రిలే 9-00 ఆంగ్లమునవార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 వాటిక (విజయవాడ నుండి రిలే 9-45 మేరా బచ్చా వాటిక (హిందీ) 10-15 అంథోని మాత్యూస్: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

31.42 మీ (9555 కిలోసై)

ఉ: 3-30 హైదరాబాద్ ఎ వరకె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

6-00 హైదరాబాదు ఎ వరకె 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎ వరకె 2-00 వాతావరణ సూచన. వి వరప్రవీణ 2-30 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరకె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-10 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జయభేరి రూపకం (మద్రాసునుండి రిలే) 7-45 సంగీత కచేరి మద్రాస్ నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 స్వప్నములో రాణి ప్రతాప్ నాటిక 9-45 రవీంద్రుల రామకృష్ణశాస్త్రి 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840. కిలోసై)

ఉ: 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని (హైదరాబాదునుండి రిలే) 3-55 మా కుటుంబావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 వేద విశేషం 7-20 గాంధీ మార్గము 7-30 డి రామారావు: వేణువు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హైదరాబాదు వరకె 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 టి. ఎస్. కాలప్రబ్రహ్మణ్యం 1-30 భారతదేశము : వైవిధ్యభూతము రూపకం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా: 6-00 సాయిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 జయభేరి రూపకం (మద్రాసునుండి రిలే) 7-45 సంగీత కచేరి మద్రాసునుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 స్వప్నములో రాణి ప్రతాప్ నాటిక 9-45 రవీంద్రుల రామకృష్ణశాస్త్రి 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

గోషామహల్ శ్రీ అపహరణ కేసు:

ప్రధాన నిందితుడు రామచందర్ సింగ్ జామీన్ దరఖాస్తు హైకోర్టులో కొట్టివేత

హైదరాబాదు, ఏప్రిల్ 24 (ఎ. యస్ యస్.)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖరశాస్త్రి గోషామహల్ శ్రీ అపహరణ కేసులో ప్రధాన నిందితుడు రామచందర్ సింగ్ తరపున దాఖలుచేసిన బెయిల్ పిటిషన్ తోసివేస్తూ, ఈ సమయంలో నిందితుణ్ణి జామీనుపై విడుదల చేయడానికి ఎట్టి కారణం కనుపించడం లేదని నేడు తీర్పు యిచ్చారు.

రామచందర్ సింగ్ తరపున వాదాన్ని వినిన అనంతరం న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖరశాస్త్రి, కేసులో ప్రధాన సాక్షుల సాక్ష్యాలను నమోదుచేసిన అనంతరం జామీన్ పిటిషను తిరిగి దాఖలు చేయవచ్చునని అన్నారు.

నిందితుడు దాదాపు 58 సంవత్సరాల వృద్ధుడని శ్రీ అపహరణతో అతనికి సంబంధమున్నదని భావించరాదని, తన క్లైంటును మార్చి 14 వ తేదీన మధ్యాహ్నం దాదాపు గం॥ 1-30 నిముషాల ప్రాంతంలో ఉప్పల వద్దనున్న అతని గృహంలో అరెస్టు చేసారని, రోషన్ భాను అపహరణ రాత్రి దాదాపు గం॥ 7-30 ని లకు జరిగిందని చెపుతున్నారని. నిందితుని తరపున న్యాయవాది శ్రీ షరీఫ్ మహమ్మద్ పేర్కొన్నారు.

సదరు కేసులోని శ్రీ అపహరణకు సంబంధించి రామచందర్ సింగ్ పేరుమోసిన ముగ్గురు సాక్షులు ఉదహరించడం విచారదగ్గదని ప్రతిపాదించడం వివాదరఖాస్తు దారునికి వ్యతిరేకంగా ఎట్టి యితర సాక్ష్యంలేదని తన క్లైంటును బాధించి అగౌరవ పర్చాలన్న ఉద్దేశంతో కొంతమంది వ్యక్తులు యీ సంఘటనను పెలువలు ఉండి ఈ తెర వెనుక భాగవతాన్ని ప్రారంభించారని తిరిగి వ పక్షమున్నదని అతనిపై అభియోగాన్ని దాఖలుచేసారని. దాని క్రింద నేరం రుజువయిన పక్షంలో, ఎక్కువగా విధించగలిగిన శిక్ష 10 సంవత్సరాలని. శ్రీ షరీఫ్ మహమ్మద్ వాదించారు.

ఇది చాలా తీవ్రమయిన నేరమని న్యాయమూర్తి అన్నారు.

అది తీవ్రమైన నేరమేనని, నేరం రుజువయ్యే పక్షంలో తన క్లైంటుకు విధి చకల్గినంత శిక్ష విధించవచ్చునని కాని అటువంటిదశ వచ్చే (నేరం రుజువయ్యేవరకు) వరకూ అతనిని అమాయకునిక్రింద భావించాలని. అతనిని జామీన్ పై విడుదల చేయాలని శ్రీ మహమ్మద్ వాదించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ తరపున శ్రీ పద్మనాభ రెడ్డి వాదిస్తూ సదరు నిందితునికి క్రిందికోర్టులోను, సెషన్సు కోర్టులోను జామీను నిరాకరించారని నిందితుడు ధనసంపత్తితోనో అన్నిహంగులున్న పలుకుబడిగల వ్యక్తులని అతనిని జామీనుపై గనుక విడుదలచేసినట్లైతే, కేసులో ప్రధాన సాక్షులు టాక్సీ డ్రైవరు, రోషన్ భానుల సాక్ష్యాలను తారుమారు చేయగలడని వారి సాక్ష్యాలను యింకా మేజిస్ట్రేటు నమోదు చేయలేదని అన్నారు.

రామచందర్ మొజంజాహి మార్కెట్ సమీపంలో ముగ్గురువిద్యల తల్లి రోషన్ భానును, నిందితుడు రామచందర్ సింగ్, తన కీరాయి మనుష్యులతో పనిగట్టి అపహరించాడో శ్రీ పద్మనాభరెడ్డి వివరించారు.

నిందితుడు టాక్సీ డ్రైవరుకు తన యింటి వద్దరు 100 లను యిచ్చాడన్న దానికి తగిన సాక్ష్యాధారం ఉన్నదని, రెండవ టాక్సీ డ్రైవరును, కేసులోని యితర నిందితులు కైజర్, మొయిద్దీన్ సర్వార్ హుస్సేన్, యింకా యితరులు బెదిరించారని, అపహృత శ్రీ ఉన్న వారును నడుపడానికి డ్రైవరు నిరాకరించగా అతనిని బాకుతో భయపెట్టారని శ్రీ రెడ్డి అన్నారు.

న్యాయమూర్తి జామీన్ పిటిషన్ తోసివేస్తూ కేసులో ప్రధాన సాక్షులు టాక్సీ డ్రైవరు రోషన్ భానుల సాక్ష్యాలను, మేజిస్ట్రేటు క్రమిటింగ్ నమోదు చేసుకొనిన అనంతరం, తిరిగి బెయిల్ దరఖాస్తును దాఖలు చేయవచ్చునని అన్నారు,

ఇంకా రెండు రోజులే ఉంటుంది ! వచ్చి చూడండి !!

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

సోలో ఎగిబిషన్

ఉర్దూ హాలులో, హిమాయత్ నగర్, హైదరాబాద్

25-4-1963	26-4-1963
డాక్టర్ శ్రీదేవి	ఆర్థిక శాఖామంత్రి
మహిళా కళాశాల ప్రిన్సిపాల్	శ్రీ. కె. బ్రహ్మానందరెడ్డిగారిచే
ఉపన్యాసం 6-00	ప్రదర్శన ముగింపు ఉపన్యాసం
శ్రీ ఎ. లక్ష్మీనరసింహశాస్త్రి	ఎల్. ఐ. సి. ఉద్యోగులచే
భాగవతార్ చే హరికథ 7-00	ఏకాంక నాటిక
ఫిలిమ్ ప్రదర్శనం 7-30	ఫిలిమ్ ప్రదర్శనం

— ప్రవేశ రుసుములేదు —

మ్యునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

టెండరు నోటీసు

దిగువ తెలిపిన పనులకు హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల నుంచి సీలు చేసిన టెండరు తీసుకోబడును టెండర్లను కమిషనరు వారి పేరువ్రాసి దిగువ సంతకం చేసిన వారికి 29-4-63వ తేదీన మధ్యాహ్నం 3 గంటలలోగా పంపాలి అని అదేరోజున మధ్యాహ్నం 4 గంటలకు ఆ సమయం హాజరయ్యే టెండరర్ల సమక్షంలో తెరవబడుతాయి.

టెండర్లను శుభ్రంగా వ్రాయాలి తక్కువ టెండరునే తీసుకోవాలన్న హక్కు మ్యునిసిపల్ కమిషనర్ వారికి ఉండదు షెడ్యూలును కార్పొరేషన్ లైబ్రరి సెక్షన్ నుంచి పొందవచ్చును

వ నెం.	పని పేరు	అంచనా మొత్తం	బయానా మొత్తం 2½% కొ.	కాల పరిమితి
1	మంగళ్ హాట్ లో 4-9-1 నెంబరు ఇంటినుంచి 14-9-95 నెంబరు ఇంటివరకు సి సి రోడును వేయుట	11 000	275	2 నెలలు
2	బారాగడ్ సి ఐ బి. కాలనీ రోడుకు రిపేర్లు	6,400	160	1 నెల
3	సుల్తాన్ షాహీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పద్మకం కోసం మెటల్ రోడ్ నిర్మాణం	4,750	120	1 నెల

తేది : 20-4-63

కె వెంకటేశ్వరరావు
సిటి ఇంజనీర్
మ్యునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors at the "Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E., Editor: Gora Sastry.